


మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్స్క్రైబ్, లైక్.



https://www.sreechakranews.com

# శ్రీచక్ర

SREECHAKRA TELUGU DAILY

సంపుటి 11 | సంచిక 47 | కర్నూలు | మంగళవారం మార్చి 24 2026

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi




# పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు

### మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు చంద్రబాబు శంకుస్థాపన

### హాజరైన కేంద్రమంత్రులు కుమారస్వామి

### ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి లక్ష్యం



అనకాపల్లి,మార్చి23(శ్రీచక్ర) : ఏపీ పారిశ్రామికాభివృద్ధిలో మరో ముందడుగు పడింది. ప్రపంచంలోనే అగ్రగామి స్టీల్ కంపెనీ ఆర్సెలార్ మిత్తల్, నిప్పాన్ స్టీల్ ఇండియా ఉక్కు కర్మాగారానికి కేంద్ర మంత్రులతో కలిసి, ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేశారు. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్య పేట లో ఏడాదికి 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో 5,465 ఎకరాల్లో 2 దశల్లో దీనిని నిర్మించనున్నారు. ఈ కార్యక్రమా నికి పలువురు సంస్థ ప్రతినిధులతో పాటు ఉపముఖ్య మంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎమ్మె ల్యేలు, స్థానిక నేతలు హాజరయ్యారు. ఈ స్టీల్‌ప్లాంట్ మొత్తం పెట్టుబడి రూ.1,35,964 కోట్లు కాగా.. మొదటి దశలో 2,600 ఎకరాల్లో రూ.80 వేల కోట్లతో నిర్మాణం చేపట్టనున్నారు. 2029 నాటికి ఉత్పత్తి ప్రారంభించేలా ప్రణాళికలు వేశారు. ఈ కర్మాగారంతో లక్ష మందికి, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. ఆర్సెలార్ మిత్తల్ గ్రీన్‌ఫీల్డ్ ఇంటిగ్రేటెడ్ స్టీల్ఎ÷-లాంట్ రెండు దశల్లో సాకారం కానుంది. ఈ ఫ్యాక్టరీకి అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు నిర్మించ నున్నారు. క్యాప్టివ్ పోర్టు ద్వారా మరో 6 వేల ఉద్యోగాలు లభిస్తాయి. ఏఎంఎన్ఎస్ ఇండియా రాకతో విశాఖ రీజియన్ పరిశ్రమల హబ్‌గా మారనుంది. ఈ ప్రాజెక్టు పూర్తయ్యేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోంది. స్టీల్‌ప్లాంట్‌ను ఎన్‌హెచ్-16తో కలిపేలా 4 లేన్ల విస్తరణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.




# ఆందోళనకరంగా పశ్చిమాసియా పరిస్థితి

### యుద్ధంతో భారత్‌కు ఎన్నో సవాళ్లు

### లోక్‌సభలో ప్రధాని మోడీ వెల్లడి



న్యూఢిల్లీ,మార్చి23(శ్రీచక్ర) పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్యలు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఒఖఉ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్‌ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు. రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ఎ÷-లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు. పశ్చిమాసియా సంక్షోభం.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై, ప్రజలపై ప్రతికూల ప్రభావం చూపుతోంది. భారత్‌కు కూడా సవాళ్లు ఎదురవుతున్నాయి. మనకు ఎక్కువగా గల్ఫ్ నుంచే ముడిచమురు, గ్యాస్ వస్తోంది. యుద్ధం వల్ల ఇతర దేశాలతో జరిగే వాణిజ్యం దెబ్బతింటోంది.

# ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్.

### ఈజ్ ఆఫ్ డూయింగ్ కాదు..స్పీడ్ ఆఫ్ డూయింగ్

### ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు

### ఉత్తరాంధ్ర సరికొత్త చరిత్రరాయబోతోంది

### స్టీల్ ప్లాంట్ శంకుస్థాపనలో సిఎం చంద్రబాబు




అనకాపల్లి,మార్చి 23(శ్రీచక్ర) ఉత్తరాంధ్రలోని నక్కపల్లిలో సరికొత్త చరిత్ర రాయబోతున్నామని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ పెట్టుబడి ఓ గొప్ప మలుపు కాబోతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. నక్కపల్లి మండలం రాజయ్యపేటలో విశాఖ ఉక్కు కంటే అతిపెద్ద ప్లాంట్ రాబోతోందని, సోమవారం ఆర్సెలార్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ఇండియా ప్లాంట్‌కు భూమి పూజ జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్లాంట్‌కు శంకుస్థాపన చేశారు. అనంతరం బహిరంగ సభలో ముఖ్యమంత్రి మాట్లాడు తూ.. 'ప్రపంచానికి ఏపీ సత్తా చాటిచెప్పే ప్రాజెక్ట్ ఈ స్టీల్‌ప్లాంట్. ప్రధాని మోదీ సహకారంతోనే ప్లాంట్ ఏర్పాటు సాధ్యమైంది. స్టీల్‌ప్లాంట్ ఏర్పాటులో మంత్రి లోకేశ్ కృషి ఎంతో ఉంది. అన్నివిధాలా సహకరిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ప్లాంట్ ఏర్పాటుతో ఉత్తరాంధ్ర రూపురేఖ లు మారబోతున్నాయి. ఇది స్టీల్‌ప్లాంట్‌కు శంకుస్థాపన కాదు.. స్టీల్ సిటీకి ఫౌండేషన్. అని అన్నారు. ఉత్తరాంధ్రలోని నక్కప ల్లిలో కొత్తచరిత్ర లిఖిస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమకంటే.. అతిపెద్ద పరిశ్రమ రాజయ్యపేటలో ఏర్పాటు కాబోతోందన్నారు. ఆర్సెలార్ మిత్తల్ పెట్టుబడిని గొప్ప మలుపుగా అభివర్ణించారు. భారత్‌లోనే అతిపెద్ద స్టీల్‌ప్లాంట్ నక్కపల్లిలో ఏర్పాటు కాబోతోంది. ప్రపంచంలోనే నెంబర్‌వన్ ఉక్కు పరిశ్రమగా ఆర్సెలార్ మిత్తల్ స్టీల్‌ప్లాంట్ కాబోతోంది. కేంద్రం సహకారం ఉండటం వల్లే ఈ ప్లాంట్ సాధ్యమవుతోందని అన్నారు. రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన చేస్తామని హామీ ఇచ్చాం. ఇచ్చిన హామీలను 20 నెలల్లో పూర్తి చేశాం. ఏ పని తలపెట్టినా బేషరతుగా మద్దతిస్తున్న పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు. ఈ ప్రాజెక్టు తీసుకొచ్చేందుకు ప్రణాళికాబద్ధంగా పని చేసిన లోకేశ్‌కు అభినందనలు. 5,465 ఎకరాల్లో ఆర్సెలార్ స్టీల్‌ప్లాంట్ ఏర్పాటు కాబోతోంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి లభిస్తుంది. ఈ ప్రాజెక్టును రెండు దశల్లో పూర్తి చేస్తాం. ఇవాళ స్టీల్‌ప్లాంట్‌కే కాదు.. స్టీల్ సిటీకి పునాది వేశాం. 2028 డిసెంబర్ నుంచి స్టీల్ ఉత్పత్తి ప్రారంభమవుతుంది. ఈ ప్లాంట్ ద్వారా ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయి. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ నుంచి స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ వైపు వెళ్తున్నాం. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా రికార్డు స్థాయిలో భూ సేకరణ చేశాం అని అన్నారు. దేశంలోనే పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం.

# నెల్లూరులో మత్స్యకారుల సమస్యలపై కీలక సమావేశం

నెల్లూరు:(శ్రీచక్ర) కలెక్టరేట్‌లో మత్స్యకారుల సమస్యలపై విస్తృత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తమిళనాడుకు చెందిన మరబోట్లు మన ప్రాంత మత్స్యసంపదను దోచుకుపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటీవల స్థానిక మత్స్యకారులు నాలుగు మరబోట్లను తమ ఆధీనంలోకి తీసుకుని జువ్వెలదిన్నె హార్బర్‌లో ఉంచినట్లు తెలిపారు. అయితే ఆ బోట్లను కాపలాదారుడు, పెద్దకాపులు విడుదల చేశారని మత్స్యకారులు చెబుతున్నారని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ ఘటనను సీరియస్‌గా తీసుకుందని మంత్రి స్పష్టం చేశారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల మధ్య సమస్య చాలా కాలంగా కొనసాగుతోందని చెప్పారు. ఒకరోజు రాత్రి పాండిచ్చేరి, కారైకాల్ ప్రాంతాల నుంచి వచ్చిన యజమానులు ఆ బోట్లను తరలించుకుపోయారని వెల్లడించారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు ప్రభుత్వం టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేసే దిశగా ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా ప్రజాప్రతినిధులు నివేదిక రూపొందించి ప్రభుత్వానికి అందజేయనున్నట్లు చెప్పారు.మత్స్యకారుల భద్రత కోసం రెండు ప్రత్యేక స్పీడ్ బోట్లతో గస్తీ ఏర్పాటు చేయనున్నట్లు, మెరైన్ పోలీస్ స్టేషన్ల బోట్లను వెంటనే మరమ్మత్తు చేయించనున్నట్లు తెలిపారు.

# ఐకానిక్ టవర్‌గా అసెంబ్లీ నిర్మాణం

### మంత్రి నారాయణ వెల్లడి

అమరావతి,మార్చి23(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులపై రాష్ట్ర మున్సిపల్, పరిపాలన శాఖ మంత్రి పొంగూరు నారాయణ కీలక అప్‌డేట్స్ ఇచ్చారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ టవర్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఐకానిక్ కట్టడాలుగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఏపీ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా నిర్మిస్తున్న ఐకానిక్ భవనాల విశిష్టతను, నిధుల సమీకరణను మంత్రి నారాయణ వివరించారు. అమరావతి అసెంబ్లీ భవనాన్ని 250 మీటర్ల ఎత్తులో నిర్మిస్తున్నామని తెలిపారు. ఈ భవనంపైకి ప్రజలు వెళ్లి మొత్తం అమరావతి నగరాన్ని వీక్షించేలా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రపంచంలోని ఉత్తమ అసెంబ్లీ భవనాల్లో ఒకటిగా ఇది నిలుస్తుందని మంత్రి ధీమా వ్యక్తం చేశారు.అసెంబ్లీ, హైకోర్టుతో పాటు మరో ఐదు ఐకానిక్ టవర్లను అత్యద్భుతంగా నిర్మిస్తున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. ఐకానిక్ భవనాలు కాబట్టి సాధారణ భవనాల కంటే వీటికి ఖర్చు కొంత ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లోని ఐకానిక్ భవనాల రేట్లతో పోల్చి వీటిని చూస్తున్నామని, ఎస్ఆర్ (÷ూఖీ) రేట్ల ప్రకారం నిబంధనలను ఖచ్చితంగా పాటిస్తూ పారదర్శకంగా పనులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. రాజధాని పనుల కోసం భారీ ఎత్తున నిధులను ప్రభుత్వం సమకూర్చుకుంటోందని మంత్రి నారాయణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 15 వేల కోట్లు, హడ్కో ద్వారా మరో రూ. 11 వేల కోట్లు సమకూర్చుకుంటున్నట్లు మంత్రి నారాయణ వెల్లడించారు.



# మంత్రి లోకేశ్ ప్రజాదర్బార్..

### జాబ్ క్యాలెండర్, ఉద్యోగ సమస్యలపై వినతులు

విశాఖపట్నం, మార్చి 23(శ్రీచక్ర) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న 'ప్రజాదర్బార్' 84వ రోజుకు చేరుకుంది. ఈరోజు(సోమవారం) విశాఖపట్నంలో టీడీపీ కార్యాలయం వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ వర్గాల ప్రజలు తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యలను నిశితంగా పరిశీలించి.. త్వరలోనే పరిష్కరిస్తానని లోకేశ్ భరోసా కల్పించారు.

**ప్రధాన విన్నపాలు ఇవే..** ప్రజల సమస్యలను నేరుగా విని, వాటిని పరిష్కరించే లక్ష్యంతో 'ప్రజాదర్బార్' కార్యక్రమం కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఈరోజు పలు కీలక వినతులను వివిధ వర్గాల ప్రజలు మంత్రి లోకేశ్‌కు అందజేశారు.



**ఆంధ్రా యూనివర్సిటీ ఉద్యోగుల విన్నపం..** ఆంధ్రా యూనివర్సిటీ (ఎఱ)లో మినిమం టైమ్ స్కేల్ మీద పనిచేస్తున్న ఉద్యోగులు మంత్రి లోకేశ్‌ని కలిశారు. తమ పదవీ విరమణ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచాలని వారు కోరారు. ఇతర ప్రభుత్వ విభాగాల్లో ఉన్న విధంగానే తమకు కూడా ఈ వెసులుబాటు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

**విద్యుత్ శాఖలో పోస్టుల గురించి** ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్‌పై పలువురు అభ్యర్థులు స్పందించారు. విద్యుత్ శాఖలో ఖాళీగా ఉన్న (అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), ఏఒఓ (జూనియర్ లైన్‌మెన్) పోస్టులను కూడా ఈ క్యాలెండర్‌లో చేర్చి, వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని మంత్రిని కోరారు.

**భోగాపురం ఎయిర్‌పోర్ట్ పోర్టర్ల అభ్యర్థన..** విశాఖపట్నం ఎయిర్‌పోర్టులో పనిచేస్తున్న పోర్టర్లు తమ భవిష్యత్తుపై ఆందోళన వ్యక్తం చేశారు. త్వరలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయంలో తమ సేవలను ఉపయోగించుకోవాలని, తమకు ఉపాధి కల్పించాలని మంత్రి లోకేశ్‌కు వినతిపత్రం సమర్పించారు. ఆయా సమస్యలను అధికారులు పరిశీలించాలని మంత్రి లోకేశ్ ఆదేశించారు. యువతకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి లోకేశ్ భరోసా కల్పించారు.

# మిట్టల్ స్టీల్‌తో పారిశ్రామిక హబ్‌గా విశాఖ

### రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్

అమరావతి,మార్చి23(శ్రీచక్ర) ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ రాకతో విశాఖ ప్రాంతం పరిశ్రమల హబ్‌గా మారుతోందని రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజన్, యువ నేత, మంత్రి నారా లోకేశ్ కష్టానికి ప్రతిఫలం ఈ ఆర్సెలర్ మిట్టల్ స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటు అని ఆయన పేర్కొన్నారు. సోమవారం రాజధాని అమరావతిలో మంత్రి అనగాని సత్య ప్రసాద్ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ స్టీల్ ఎ÷-లాంట్ ఏర్పాటుతో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి చరిత్రలో నేడు ఓ గొప్ప మైలురాయి అని ఆయన అభివర్ణించారు. ఉక్కు రంగంలో రాష్ట్రానికి రూ.1.36 లక్షల కోట్ల పెట్టుబడితో ఈ స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు శంకుస్థాపన జరిగిందని మంత్రి అనగాని వివరించారు. అనకాపల్లి జిల్లా రాజయ్యపేటలో సోమవారం మధ్యాహ్నం కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమార స్వామితో కలిసి సీఎం చంద్రబాబు ఈ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులతోపాటు రాష్ట్ర మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొనున్నారు. ఈ స్టీల్ ప్లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది. ఈ స్టీల్ అనుబంధంగా రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్ట్ ఏర్పాటు చేయనున్నారు. దీంతో మరో 6 వేల ఉద్యోగాలు క్యాప్టివ్ పోర్ట్ ద్వారా రానున్నాయి. ఇక ఈ స్టీల్ ఎ÷-లాంట్ ద్వారా లక్ష మందికిపైగా ఉపాధి కలగనుంది.



శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం మార్చి 24 2026

# సంపాదకీయం

## క్షయతో మూడు నిముషాలకో ఇద్దరు మృతి

ఒకప్పుడు క్షయవ్యాధి సోకితే మరణం తప్పేది కాదు. కానీ ఆధునిక ప్రపంచంలో వైద్యశాస్త్రం అభివృద్ధి చెందడం, సకాలంలో వ్యాధిని గుర్తించి, మందులు ఇవ్వడం వల్ల, చికిత్స చేయడం వల్ల క్షయను అరికట్టడం సాధ్యమయ్యింది. అయినా నేటికీ మూడు నిముషాలకో ఇద్దరు క్షయవ్యాధితో మరణిస్తున్నారన్న గణాంకాలు చూస్తే భయమేస్తోంది. ఇది కేవలం నిర్లక్ష్యంతో పాటు, సకాలంలో వైద్యం చేయించుకోక పోవడం వంటి కారణాలని వైద్యులు చెబుతున్నారు. ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం ప్రతి సంవత్సరం మార్చి 24న పాటిస్తారు. టీబీ వ్యాధిపై అవగాహన పెంచడం, దాని నిర్మూలనకు కృషి చేయడం దీని ముఖ్య ఉద్దేశ్యం. 1882లో డా. రాబర్ట్ కోచ్ టీబీ బాసిల్లస్ క్షయ వ్యాధి కారకంను కనుగొన్న రోజుగా దీనిని జరుపుకుంటారు. 1882, మార్చి 24న డా. రాబర్ట్ కోచ్ అనే శాస్త్రవేత్త క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను (మైకోబ్యాక్టీరియమ్ టూబరిక్లోసిస్) మొదటిసారిగా కనుగొన్నాడు. 1982లో అంతర్జాతీయ క్షయ, ఊపిరితిత్తుల వ్యాధుల వ్యతిరేక యూనియన్, రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను కనుగొని 100 సంవత్సరాలైన సందర్భంగా మార్చి 24న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం జరుపుకోవాలని ప్రతిపాదించింది. భయంకరమైన అంటువ్యాధైన టీబీ దేశంలో ప్రతి సెకనుకు ఒక్కరికి సోకుతున్నదని, ప్రతిరోజు దేశవ్యాప్తంగా 1000మంది క్షయ వ్యాధితో మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. భారత ప్రభుత్వం 1962ను క్షయవ్యాధి నివారణకు ప్రత్యేకమైన చర్యలను తీసుకోవడం ప్రారంభించింది. క్షయవ్యాధి అనేది మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల కలిగే అంటువ్యాధి. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులపై దాడి చేస్తుంది. దగ్గు, తుమ్ముల ద్వారా గాలిలో వ్యాపిస్తుంది. 2 వారాల కంటే ఎక్కువ కాలం దగ్గు, జ్వరం, రాత్రి చెమటలు మరియు బరువు తగ్గడం వంటివి దీని ప్రధాన లక్షణాలు. 6-9 నెలల పాటు డాక్టర్ పర్యవేక్షణలో మందులు వాడితే ఇది పూర్తిగా నయమవుతుంది. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తుంది. కానీ మెదడు, మూత్రపిండాలు మరియు వెన్నెముక వంటి శరీరంలోని ఇతర భాగాలపై కూడా ఇది ప్రభావం చూపిస్తుంది. క్రియాశీల పల్మనరీ ఇన్ఫెక్షన్ ఉన్న వ్యక్తులే ఈ వ్యవధి వ్యాప్తికి మూలం. నిజానికి ప్రస్తుతం క్షయకు అత్యాధునిక చికిత్సలు, మందులు అందుబాటులో ఉన్నాయి. కానీ ప్రజలు క్షయ గురించి ఇంకా అవగాహన కలిగించకోవడం లేదని వైద్యులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిని గుర్తించి సకాలంలో వైద్యం చేయించుకుంటే అటు వ్యక్తికే గాకుండా, సమాజా ఆరోగ్యానికి కూడా దోహదపడ్డవారు అవుతారు. 2016లో 10 లక్షల మంది చిన్నారులకు టీబీ సోకగా 2.5 లక్షల మంది పసివాళ్లు ప్రాణాలు కోల్పోయారంటే నమ్మశక్యం కాని విషయం. ప్రపంచం లోనే వందలో 4వ వంతు జనాభాలో క్షయ బ్యాక్టీరియా ఉందంటే ఈ వ్యాధి ప్రభావం ఏ మేర వ్యాపించి ఉందో అర్థం చేసుకోవచ్చు. టిబి వ్యాధిగ్రస్తులు మిగతా దేశాలతో పోలిస్తే భారత్‌లోనే ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ ఆధునిక కాలంలోనూ భారత్ లో విస్తరిస్తున్న అనేక వ్యాధుల్లో ఈ క్షయ వ్యాధి ఒకటి. ఈ వ్యాధి ప్రధానంగా ఊపిరితిత్తులకు సంబంధించినదే అయిన చర్మం నుంచి మెదడు వరకు శరీరంలోని ఏ భాగానికైనా వచ్చే అవకాశం ఉంది. క్షయ వ్యాధి ముఖ్యంగా శ్వాసకోశాన్ని దెబ్బ తీస్తుంది. ఈ వ్యాధి బారినపడి ఇప్పటికీ ప్రతి సంవత్సరం అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. ఈ వ్యాధి సోకిన వ్యక్తి నుంచి గాలిలోకి విడుదలయ్యే సూక్ష్మ చుక్కల ద్వారా ఒక వ్యక్తి నుంచి మరొక వ్యక్తికి సులభంగా వ్యాపిస్తుంది. క్షయ వ్యాధి సోకిన వారిలో దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, రక్తంతో కూడిన దగ్గు, రాత్రిపూట చెమటలు పడుతుండడం మరియు కఫంలో రక్తం వంటి లక్షణాలు 2 వారాలకు మించి ఉంటాయి. ఎల్లప్పుడూ అలసిపోయినట్లు అనిపించడమే కాక, నొప్పి మరియు ప్రభావిత ప్రాంతాల్లో వాపు వస్తుంది. వ్యాధిగ్రస్తుల్లో శ్వాస ఆడకపోవడం, ఛాతి నొప్పి వంటి సమస్యలు కూడా సంభవిస్తాయి. ఇలాంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే వైద్యులను సంప్రదించి తుగ వైద్యసూచనలు పాటించాలి. లేకుండే ప్రాణాంతకంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. పోషకాహారలోపం మరియు సిలికోసిస్ ఉన్నవారి లోనూ ఈ వ్యాధి సోకుతుంది. ప్రజల నిర్లక్ష్యం కారణంగా ప్రపంచంలోని మొత్తం కొత్త టీబీ కేసుల్లో మూడింట రెండు వంతులు ఎనిమిది దేశాల్లో ఉన్నాయి, భారత్ అగ్రస్థానంలో ఉంది. క్షయ నివారణ మరియు నివారించదగినదని వైద్యులు అంటున్నారు. వ్యాధి ఉన్న వ్యక్తి యొక్క అంటువ్యాధి అతను లేదా ఆమె గాలిలోకి విడుదల చేసే ట్యూబర్‌కిల్ బాసిల్లి సంఖ్యకు నేరుగా సంబంధం కలిగి ఉంటుంది. అనేక ట్యూబర్‌కిల్ బాసిల్లిని బహిష్కరించే వ్యక్తులు తక్కువ లేదా బాసిల్లిని బహిష్కరించే రోగుల కంటే ఎక్కువ అంటువ్యాధి కలిగి ఉంటారు. సకాలంలో వ్యాధిని గుర్తించి చికిత్స తీసుకుంటే, సక్రమంగా మందులు వాడితే వ్యాధిని అదుపు చేయవచ్చని అంటున్నారు. జీవనశైలి మార్పులు కూడా ఈ కాలంలో వ్యాధిని నిర్మూలిం చడంలో సహాయపడతాయి. క్షయ అనేది చికిత్స చేయగల మరియు నయం చేయగల వ్యాధి. సమయానికి మందులను తీసుకోవడం వల్ల రక్తంలో ఔషధం యొక్క ఖచ్చితమైన ఏకాగ్రత స్థాయిని కొనసాగించవచ్చు. వ్యాధికారక క్రిములను చంపడానికి ఇది చాలా అవసరం. చాలా మంది రోగులు చికిత్స కొనసాగుతుండగా మెరుగైన పరిస్థితి కనిపించడంతో, అటువంటి రోగులు కొన్నిసార్లు చికిత్స చేస్తున్న వైద్యుడిని సంప్రదించకుండా వారి స్వంత చికిత్సను ఆపడానికి ఆకర్షితులవుతారు. ఇది హానికరం మరియు మల్టీ డ్రగ్ రెసిస్టెంట్ క్షయవ్యాధి అభివృద్ధికి దారితీస్తుందని హెచ్చరిస్తున్నారు.

## భూసర్వేలో కచ్చితత్వం కోసం కంటిన్యూయస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్ (కోర్స్)లు:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్





కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): భూసర్వే రంగంలో ఆధునిక సాంకేతికతకు నాంది పలుకుతూ కంటిన్యూయస్ ఆపరేటింగ్ రిఫరెన్స్ స్టేషన్ (కోర్స్) లు కచ్చితత్వంతో పని చేస్తాయని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ తెలిపారు. సోమవారం స్థానిక రాష్ట్ర అతిథి గృహం ఆవరణ లో సర్వే ఆఫ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కోర్స్ కేంద్రాన్ని జాయింట్ కలెక్టర్, సర్వే ఆఫ్ ఇండియా అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ24 గంటలు పనిచేసే రిఫరెన్స్ స్టేషన్లు (కోర్స్ ) శాటిలైట్స్ తో అనుసంధానం చేసుకొని కచ్చితమైన కొలతలు (రేఖాంశాలు, అక్షాంశాలు) కొలవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. ఇవి 35 కిలోమీటర్ల పరిధి వరకు పనిచేస్తాయని తెలిపారు. ఈ స్టేషన్లు సర్వేయింగ్, మ్యాపింగ్, జీఐఎస్ , మౌలిక సదుపాయాల కోసం రియల్-టైమ్ కైనమాటిక్ (ఆర్టీకే ) సేవలను అందిస్తాయన్నారు. సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే ఆధునిక సాంకేతికత కలిగిన ఈ స్టేషన్ల ద్వారా సర్వే పనులు వేగంగా, తప్పులులేకుండా నిర్వహించగలమని తెలిపారు. జిల్లాలో భూసర్వే వ్యవస్థను ఆధునికీకరించే దిశగా ఇది ఒక కీలకమైన ముందడుగని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో సర్వే ఆఫ్ ఇండియా డైరెక్టర్ బి.సి. పరిడా మాట్లాడుతూ ఏపీలో ఈ స్టేషన్లు 70 ఉన్నాయన్నారు. జిల్లాలో ఇప్పటికే సి.బెళగల్, హోలగుంద మండలాల్లో రెండు స్టేషన్లు ఉండగా, ప్రస్తుతం అదనంగా నగరంలో ఒకటి ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రీసర్వే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈ స్టేషన్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండింగ్ సర్వేయర్ దేవవ్రత పాలిత్, అసిస్టెంట్ డైరెక్టర్ సర్వేయర్ మురళి కృష్ణ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు , అక్రమ పార్కింగ్, రహదారి ఆక్రమణల పై ప్రత్యేక చర్యలు

### నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు





కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె.బాబు ప్రసాద్ పర్యవేక్షణలో కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సరుద్దీన్ ఆధ్వర్యంలో కర్నూలు ట్రాఫిక్ పోలీసులు మరియు మునిసిపల్ కార్పోరేషన్ వారు సంయుక్తంగా కర్నూలు నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సోమవారం ప్రత్యేక చర్యలు చేపట్టారు. నగరంలోని అత్యంత రద్దీ ప్రాంతమైన కలెక్టర్ కార్యాలయం నుండి ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వరకు , తదితర ప్రాంతాల్లో వాహనదారులు మరియు పాదచారులకు కలుగుతున్న ట్రాఫిక్ ఇబ్బందులను తొలగించేందుకు విస్తృత చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా రహదారులను ఆక్రమించిన తోపుడు బండ్లు, అనధికారిక పార్కింగ్‌లు మరియు ఇతర అడ్డంకులను తొలగించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడంలో ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. రహదారులపై వాహనాలను అడ్డంగా నిలవకుండా ఉండాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సిఐ శ్రీ మన్సురుద్దీన్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ట్రాఫిక్ ఆర్ ఎస్సై, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## చెందోడులో మెగా ఉచిత వైద్య శిబిరం



కోట:మార్చి 23 (శ్రీ చక్ర):నిరుపేదల ముంగిటకే కార్పొరేట్ వైద్యం అందించేందుకు శ్రీకారం చుట్టామని ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలామోహన్ కృష్ణ తెలిపారు.నెల్లూరు జిల్లా కోట మండలం చెందోడు గ్రామంలోని దళిత వాడలో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద సోమవారం ఉదయం ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.తిరుపతి పట్టణానికి చెందిన అర్థాల. అల్లయ్య చారిటబుల్ ట్రస్ట్,ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్,ఎం.వి.రావు ఫౌండేషన్ సంయుక్తంగా మార్చి 22 నుంచి శ్రీకారం చుట్టిన ఈ కార్యక్రమాలు ప్రతిరోజు నిర్వహిస్తున్నామని,ఈ క్రమంలో సోమవారం చెందోడు దళితవాడలో ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి దళితవాడ,వడ్డీ పాలెం గ్రామస్తులకు ఉచితంగా కోట పట్టణానికి చెందిన రమేష్ ఐ కేర్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు కంప్యూటర్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా కంటి అద్దాలు,కంటి చుక్కల మందులను అందజేశారు.పదిమం దికి కంటి అద్దాలు, పదిమంది కంటి ఆపరేషన్లకు గుర్తించి వాసన్ ఐ కేర్ కు ఆపరేషన్ నిమిత్తం తరలించారు. అనం తరం దళితవాడ వాసులకు అంగన్వాడీ కేంద్రంలోని చిన్నారులకు సీజనల్ వ్యాధులు సోకకుండా వారికి హోమియో మందులను పంపిణీ చేశారు.కోట మండల పరిషత్ కార్యాలయం అభివృద్ధి అధికారి పి,శివప్రసాద్, ఉత్తమ రక్తదాతగా,మెట్టు గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు నాగుర్ రెడ్డికి జాతీయ ఉగాది పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు.బుధవారం నుంచి తిరుపతి పట్టణానికి చెందిన కార్పొరేట్ ఆసుపత్రులకు చెందిన వైద్యులచే ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నాము అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం.వి.రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు.లీలా మోహన్ కృష్ణ, కార్యదర్శి ఎం.విజయలక్ష్మి,ఆర్తల. అల్లెయ్య చారిటబుల్ ట్రస్ట్ అధినేత కేశవులు,ఎన్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సంధ్యారాణి,అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయిని ఎమ్.రూపలత, ఎస్.భార్గవి,విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముస్లింపాలెంలో పంచాయతీ భవనానికి భూమిపూజ ఎమ్మెల్యే ఆదిమూలం చేతులు మీదగా





ముస్లిం పాలెం మార్చి 23:(శ్రీ చక్ర)గ్రామాభివృద్ధికి మరో అడుగు ముందుకు పడింది.ముస్లింపాలెం పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనేటి అదిమూలం, స్వంత నిధులతో స్థలం సమకూర్చిన సర్పంచ్ అబ్దుల్ మజీద్ మల్లంగ్ (అలీ)ను ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధిలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం అవసరమని, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీతో పాటు అన్ని వర్గాల అభివృద్ధికి తాను కట్టుబడి పనిచేస్తానని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు చేరవేయడంలో స్థానిక నాయకులు చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ముస్లిం సంప్రదాయ ప్రార్థనల నడుమ పంచాయతీ భవనానికి భూమిపూజ నిర్వహిం చగా, గ్రామస్తులు ఆనందంతో స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ భవనం నిర్మాణంతో గ్రామంలో పరిపాలనా కార్యకలాపాలు,మరింత సులభంగా, నిర్వహించబడతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఆకస్మిక తనిఖీలో ఎంపీపీ స్కూల్ సందర్శించిన ఎమ్మెల్యే పిల్లలకి ఆహారం విషయంలో చాలా భద్రతను పాటించాలి తెలిపిన ఎమ్మెల్యే ఆదిమూలం






వరదయ్యపాలెం, మార్చి 23:(శ్రీ చక్ర)సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం స్థానిక ఎంపీపీ ప్రభుత్వ పాఠశాలలో ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈసందర్భంగాపాఠశాలలోఅందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసి, దాని నాణ్యతపై సమీక్షించారు. అనంతరం విద్యార్థులతో నేరుగా మాట్లాడి, భోజనం రుచి, విద్యాసౌకర్యాలు,ఉపాధ్యాయుల బోధన విధానం వంటి అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు సానుకూలంగా స్పందిస్తూ, భోజనం మరియు పాఠశాల వాతావరణంపై సంతృప్తి వ్యక్తం చేశారు. పెండింగ్ లో పాఠశాల ముఖద్వారాన్ని పూర్తి చేయించాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాల నిర్వహణపైసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం కల్పించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### సీనియర్ టీడీపీ నాయకుడు, వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం ను పరామర్శించిన సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం.

వరదయ్యపాలెం మార్చ్ 23(శ్రీ చక్ర) మాటామంతి కలిపిన ఇరువురు. పాత జ్ఞాపకాలు ముచ్చటించుకున్న వైనం. సీనియర్ టీడీపీ నాయకుడు, వరదయ్యపాలెం మాజీ సర్పంచ్ పన్నెం బాలసుందరం ని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి అదిమూలం పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు కొంతసేపు మాటామంతి కలిపి, పాత జ్ఞాపకాలను,ముచ్చటించుకున్నారు. గత రాజకీయ అనుభవాలు, గ్రామ అభివృద్ధికి చేసిన కృషి గురించి స్మరించుకుంటూ స్నేహపూర్వక వాతావరణంలో సంభాషణ సాగింది. ఈ పరామర్శ కార్యక్రమం స్థానికంగా ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్



కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రతి రోజూ ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటించాలని కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. సోమవారం స్థానిక ఎస్బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని నగరపాలక సమావేశ భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ కాలనీలకు సంబంధించి 16 ఫిర్యాదులను స్వీకరించిన కమిషనర్, సమస్యల పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్ బాబు, ఎంఈ మనోహర్ రెడ్డి, మెప్మా పిడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## 7 సీటర్స్ ఆటోలకు కర్నూలు పట్టణంలోకి ప్రవేశం లేదు :ట్రాఫిక్ సీఐ మన్సూరుద్దిన్



కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు మరియు కర్నూల్ డిఎస్పి బాబు ప్రసాద్ ఉత్తర్వుల మేరకు కర్నూల్ పట్టణ ప్రజలకు కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ సెవెన్ (7) సిటర్ ఆటోలు నడువు ఆటో డ్రైవర్లకు తెలియజేయడమేమనగా వివిధ గ్రామాల నుండి కర్నూలు పట్టడానికి సెవెన్ సీటర్స్ నడుపు వాహనదారులు తమ ఆటోలను కర్నూలు పట్టణ శివారులోని నంద్యాల చెక్ పోస్ట్, గుత్తి పెట్రోల్ బంక్, బళ్లారి చౌరస్తా మరియు ఎస్టీ. జోసఫ్ కాలేజ్ నందు నిలుపుకోవాలనారు. కర్నూలు పట్టణంలోకి ప్రవేశించినాచలానావిధించబడును.కూడా ఈ విషయం గమనించి సహకరించగలరనీ కోరుచున్నాము. కావున ప్రజలు గమనించి సహకరించగలరని కర్నూల్ ట్రాఫిక్ సిఐ మన్సూరుద్దిన్ తెలిపారు.


## ఇద్దరు హోంగార్డ్లకు వెల్ఫేర్ ఫండ్ చెక్కులు అందజేసిన హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్




కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు హోం గార్డ్స్ సెంట్రల్ వెల్ఫేర్ ఫండ్ నుండి మంజూరైన చెక్కులను జిల్లా పోలీసు కార్యాలయంలోని హోంగార్డు కమాండెంట్ కార్యాలయంలో సదరన్ రీజియన్ హోంగార్డు కమాండెంట్ యం. మహేష్ కుమార్ ఇద్దరు హోంగార్డులకు సోమవారం అందజేశారు. మెడికల్ గ్రాంట్ క్రిందకర్నూలు యూనిట్ కు చెందిన హోం గార్డు పి. సురేష్ కుమార్ కు రూ. 10 వేలు, మహిళా హోం గార్డు వి. భారతి కి రూ. 10 వేలు అందజేశారు.ఈ కార్యక్రమంలో హోంగార్డు ఇంచార్జ్ కర్నూలు యూనిట్ ఎస్.ఎల్.కాంతరెడ్డి , జూనియర్ అసిస్టెంట్ కె. మాధవి రాణి, పోలీసు సిబ్బంది మరియు హోం గార్డ్స్ పాల్గొన్నారు.

### ×జాబ్ మేళాల ద్వారా యువతకు విస్తృత ఉద్యోగావకాశాలు - జిల్లా కలెక్టర్ రాజకుమారి


నంద్యాల, మార్చి 23 (శ్రీచక్ర): జిల్లాలో నిరుద్యోగ సమస్యను తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక అనంతరం, నంద్యాలలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాకు సంబంధించిన పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని పేర్కొన్నారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మార్చి 25న నంద్యాల పట్టణంలోని ఆత్మకూరు బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ షాదీ ఖానాలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాలో డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్, హెచ్‌క్యూహెచ్‌సీఎస్, యూనిసాఫ్ట్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, డీపీ చాక్లెట్ ప్రైవేట్ లిమిటెడ్, టాటా రిడ్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, చోళమండలం గోల్డ్ లోన్స్, టాటా ఎలక్ట్రానిక్స్, పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్, డిక్సన్ టెక్నాలజీస్, జీపీఎస్ రెన్యువబుల్ ఎనర్జీ, అంబర్, వోల్టాస్ లిమిటెడ్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తదితర సంస్థల హెచ్ఆర్ ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. పదవ తరగతి, ఐటీఐ, డిప్లొమా, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, బి/డి/ఎం ఫార్మసీ మరియు పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు. జిల్లాలోని నిరుద్యోగ యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జాబ్ మేళా ద్వారా కనీసం 1500 ఉద్యోగాలను భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అదేవిధంగా ఎక్సైజ్ చట్టం ప్రకారం పునరావాసం పొందుతున్న విద్యార్థులు కూడా జాబ్ మేళాలో పాల్గొనేలా చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను సూచించారు. జాబ్ మేళాకు సంబంధించిన వివరాల కోసం 9182217075, 8297812530 ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చని, లేదా నిజీతిజూబీనిఎజీఎ.జీజూ.ణనీల.తిని వెబ్‌సైట్‌ను సందర్శించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డీఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికా[...] శ్రీకాంత్ రెడ్డి, జిల్లా ఉపా[...] అధికారి కళ్యాణి, సెట్కూర్[...] సీఈఓ వేణుగోపాల్[...] తదితరులు పాల్గొన్నారు.




# క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి


### వంద రోజుల క్యాంపెయిన్ ద్వారా విస్తృత అవగాహన:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా

నంద్యాల, మార్చి 23 (శ్రీచక్ర): క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేసి జిల్లాను క్షయ రహితంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ తోగట ప్రియాంక, డిఎంహెచ్ఓ వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మైకోబాక్టీరియం ట్యూబర్క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల క్షయ (టిబి) వ్యాధి వస్తుందని తెలిపారు. ఈ బ్యాక్టీరియా ప్రధానంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తూ, శరీరంలోని ఇతర భాగాలపై కూడా ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. క్షయ వ్యాధిగ్రస్తుల నోటి నుండి వచ్చే లాలాజలపు చుక్కల ద్వారా ఈ వ్యాధి సులభంగా వ్యాపిస్తుందని, దగ్గు, తుమ్ము, మాట్లాడటం, పాడటం వంటి సందర్భాల్లో ఇతరులకు సోకే ప్రమాదం ఉంటుందని వివరించారు. అందువల్ల ప్రజలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం, దగ్గు వచ్చినప్పుడు నోరు మూయడం, అనుమానాస్పద లక్షణాలు కనిపించినప్పుడు వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.




ప్రజలందరికీ మెరుగైన ఆరోగ్య సేవలను అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న "క్షయ రహిత భారత్ (ః ఈతీవవ ఎనిటతిజీ)" కార్యక్రమంలో భాగంగా జిల్లా యంత్రాంగం మరియు ఆరోగ్య శాఖ సంయుక్తంగా విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో వంద రోజుల ప్రత్యేక క్యాంపెయిన్ ద్వారా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే, నిక్షయ పోషణ అభియాన్ కింద క్షయ రోగులకు పౌష్టికాహారం కోసం నెలకు రూ.1000 వరకు డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (ఆఐ) ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు వివరించారు. క్షయ నిర్ధారణ కోసం ఛాతీ ఎక్స్-రే, శ్లేష్మ పరీక్ష వంటి ప్రాథమిక పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మార్చి 24న జరిగే ప్రపంచ క్షయ దినోత్సవాన్ని పురస్కరించుకుని "జనభాగస్వామ్యంతో క్షయను అంతం చేద్దాం" అనే నినాదంతో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

## మీ ఇంటికి - మీ డాక్టర్" మొబైల్ మెడికల్ యూనిట్ ప్రారంభం:జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా






నంద్యాల, మార్చి 23 )శ్రీచక్ర): గ్రామీణ ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న "మీ ఇంటికి ? మీ డాక్టర్" వినూత్న ప్రాజెక్ట్‌లో భాగంగా మొబైల్ మెడికల్ యూనిట్‌ను జిల్లా కలెక్టర్ శ్రీమతి జి. రాజకుమారి సోమవారం ప్రారంభించారు. నంద్యాల కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ ఆవరణలో సుమారు రూ.1.20 కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన ఈ యూనిట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రజలకు వారి ఇంటి వద్దకే నాణ్యమైన వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ ప్రాజెక్ట్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మొబైల్ మెడికల్ యూనిట్ మార్చి నుండి మే 2026 వరకు నంద్యాల జిల్లాలోని బండి ఆత్మకూరు మండలంలోని 15 గ్రామాల్లో సేవలు అందించనుందన్నారు. "మీ ఇంటికి - మీ డాక్టర్" ప్రాజెక్ట్‌ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్ (ఖీఇఅ) లిమిటెడ్ సంస్థ ఊఖీ నిధుల సహకారంతో అమలు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. మొత్తం రూ.8.40 కోట్ల వ్యయంతో చేపట్టిన ఈ ప్రాజెక్ట్ 01 మార్చి 2026 నుండి అమల్లోకి వచ్చి, మూడు సంవత్సరాల పాటు కొనసాగనుందన్నారు. ఈ ప్రాజెక్ట్ పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు (పాడేరు), నంద్యాల, పల్నాడు, తిరుపతి, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అమలు చేస్తున్నారన్నారు. గ్రామీణ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం, శిశు మరణాల రేటు (ఎఓఖీ), మాతృ మరణాల రేటు (ఓఓఖీ) తగ్గించడం, అంటువ్యాధుల నియంత్రణ, 100% టీకాకరణ సాధించడం వంటి లక్ష్యాలతో ఈ ప్రాజెక్ట్ రూపుదిద్దుకుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి మొబైల్ మెడికల్ యూనిట్‌లో ఒక వైద్యుడు, నర్సు, ఫార్మసిస్ట్, డ్రైవర్ ఉంటారని, వీరు గ్రామాల్లో ప్రతి ఇంటిని సందర్శించి ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలు, ఎస్సీ/ఎస్టీ కాలనీలు, పేద కుటుంబాలకు ఉచిత వైద్య సేవలు, మందులు అందిస్తారన్నారు. రోజుకు సుమారు 100 మందికి సేవలు అందించే ఈ యూనిట్, నెలకు 2000 మంది వరకు లబ్ధిదారులను చేరుకోగలదని కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకు సుమారు 14,000 మంది, ఏడాదికి 2 లక్షల మంది, మూడు సంవత్సరాల్లో మొత్తం 6 లక్షల మందికి సేవలు అందించనున్నట్లు తెలిపారు. మార్చి నుండి మే 2026 వరకు వివిధ జిల్లాల్లోని ఎంపిక చేసిన మండలాల్లో ఈ ప్రాజెక్ట్ అమలు చేయబడుతుందని, ప్రాజెక్ట్ పర్యవేక్షణ కోసం జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక అమలు కమిటీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం ప్రాణదానంతో సమానమని పేర్కొంటూ,యువతస్వచ్ఛందంగారక్తదానశిబిరాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ ఆసుపత్రుల్లో సౌకర్యాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా మారుమూల గ్రామాల్లో నివసించే పేదలకు ఉచిత వైద్య సేవలు అందేలా ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, సాంకేతిక నైపుణ్య అభివృద్ధి అధికారి శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి నాగేశ్వరరావు, రెడ్ క్రాస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం :కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్

కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): కర్నూల్ కొత్తపేటలోని కర్నూల్ టూ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రక్కన ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 85 ఫిర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని హైదరాబాద్ లోని టీం లీజ్ కంపెనీలో సాఫ్ట్ వేర్ ఉద్యోగం ఉందని , ఫేక్ లెటర్ ఇచ్చి రూ. 4 లక్షల 80 వేలు తీసుకొని మోసం చేసిన కర్నూలు కు చెందిన శరత్ గౌడ్ , అనంతపురం కు చెందిన హంపి రాజుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కల్లూరు మండలం కు చెందిన ఫణి ఫిర్యాదు చేశారు. అనంతపురంకు చెందిన దేశ్ ముఖ్ లతీఫ్ స్నేహితుల ద్వారా పరిచయం అయి బెంగళూరు లో సాఫ్ట్ వేర్ ఉ ద్యోగం ఇప్పిస్తామని చెప్పి రూ. 1 లక్ష 10 వేలు తీసుకొని మోసం చేశాడని కర్నూలు మండలం, పసుపుల గ్రామం కు చెందిన సాయి ఫిర్యాదు చేశారు. సోలార్ కంపెనీలో లేదా ఓర్వకల్లు ఎయిర్ పోర్టులో ఉద్యోగం ఇప్పిస్తామని దుస్తులు, ఐడి కార్డు ఇప్పించి మోసం చేసిన ఓర్వకల్లు కు చెందిన ఒక మహిళ పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, కల్లు?రు మండలం, పందిపాడు గ్రామానికి చెందిన విజయ్ కుమార్ ఫిర్యాదు చేశారు. ఎమ్మిగనూరుకు చెందిన ఒక జ్యూవెలరీ షాపులో బంగారం తాకట్టు పెట్టాము, తాకట్టు పెట్టి తీసుకున్న డబ్బులు తిరిగి ఇచ్చాము. కానీ బంగారం ఇవ్వకుండా పరారీలో ఉన్న వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని ఎర్రకోట, కడిమెట్ల గ్రామానికి చెందిన మహేష్ , బీసన్న, పార్వతి , ఉదయ్ కుమార్ లు ఫిర్యాదు చేశారు. నా పెద్ద కుమారుడు జీవన్ కుమార్ ఆస్తిని పంచి ఇవ్వాలని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని గుడూరు కు చెందిన జంగం మల్లయ్య ఫిర్యాదు చేశారు. శ్రేయాస్ గ్రూప్ ఆఫ్ కంపెనీలో రూ. కోట్ల లలో పెట్టుబడి పెట్టించి మోసాలు చేసిన కర్నూలు హేమంత్ కుమార్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కర్నూలు , ధనలక్ష్మి నగర్ కు చెందిన నాగిరెడ్డి , వెంకటసుబ్బారెడ్డి మరియు తదితరులు ఫిర్యాదు చేశారు.కర్నూలు సంతోష్ నగర్ లోని మా ప్లాట్ ను డబల్ రిజిష్టర్ చేసిన వ్యక్తుల పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, సంతోష నగర్ కు చెందిన ముత్యాలమ్మ ఫిర్యాదు చేశారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ హామీ ఇచ్చారు. ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు శివశంకర్ , విజయలక్ష్మీ పాల్గొన్నారు.



### సామాజిక న్యాయం కోసం పోరాడిన దొమ్మేటి వెంకటరెడ్డి స్ఫూర్తి భావితరాలకు మార్గదర్శకం:జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల, మార్చి 23 )శ్రీచక్ర): సామాజిక న్యాయం, విద్యా ప్రబోధం, అనగారిన వర్గాల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి గారి స్ఫూర్తిని భావితరాలు ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆకాంక్షించారు. సోమవారం కలెక్టరేట్‌లోని పీజీఆర్ఎస్ హాలులో దొమ్మేటి వెంకటరెడ్డి గారి 174వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, డిఆర్ఓ రాము నాయక్, బీసీ సంక్షేమ అధికారి జగ్గయ్య, బీసీ కార్పొరేషన్ ఈడి జాకీర్ హుస్సేన్‌తో పాటు ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి గారు శెట్టి బలిజ సమాజానికి చెందిన ప్రముఖ నాయకుడిగా, ఆ వర్గం హక్కుల కోసం బ్రిటిష్ పాలన కాలంలోనే పోరాడిన మహోన్నత వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. సమాజంలోని వెనుకబడిన వర్గాలకు న్యాయం జరగాలనే లక్ష్యంతో ఆయన చేసిన కృషి ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్య ప్రాధాన్యతను ఎంతో ముందుగానే గుర్తించిన వెంకటరెడ్డి గారు, ముఖ్యంగా వయోజన విద్యకు ప్రోత్సాహం ఇచ్చి ప్రతి ఇంటికి అక్షరాస్యతను తీసుకెళ్లేందుకు కృషి చేశారని తెలిపారు. సామాజిక చైతన్యం, హక్కుల కోసం పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపిన నాయకుడిగా ఆయన నిలిచారని అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతి వేడుకలను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో, ముఖ్యంగా బీసీ సంక్షేమ శాఖ సమన్వయంతో నిర్వహించినట్లు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి గారు ప్రస్తుత కోనసీమ జిల్లాలోని బోడసకుర్రు గ్రామంలో జన్మించినట్లు గుర్తుచేసి, కోనసీమ ప్రాంతంలో ఆయన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. బోడసకుర్రు - పాసర్లపూడి మధ్యనున్న వారధికి వెంకటరెడ్డి గారి పేరు పెట్టాలని స్థానికులు కోరుతున్నారని, ఆయనను శెట్టి బలిజ సమాజ పితామహుడిగా ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు. ఆయన ఆశయాలు, సేవా భావం భావితరాలకు మార్గదర్శకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షించారు.

## ప్రజల ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించండి:జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్



కర్నూలు, మార్చి 23 (శ్రీచక్ర): ప్రజా ఫిర్యాదులను నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమంలో భాగంగా జాయింట్ కలెక్టర్ ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ప్రతి దరఖాస్తును పరిశీలించి పెండింగ్ లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఓపెన్ చేసి పరిశీలించి పరిష్కరించాలన్నారు. చేయలేద న్నారు.. అర్జీదారులకు అందజేసే ఎండార్స్‌మెంట్లు స్పష్టంగా, ఉండాలని పేర్కొన్నారు. రీ-ఓపెన్ అయిన అర్జీలపై ప్రత్యేక పర్యవేక్షణ ఉండాలని, అవి మళ్లీ పెండింగ్‌లో పడకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో డి ఆర్ ఓ సి. వెంకట నారాయ ణమ్మ, హౌసింగ్ పిడి చిరంజీవి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY
మంగళవారం మార్చి 24 2026

## మార్కాపురంలో తీరిన ట్రాఫిక్ సమస్య: ఈ సందర్భంగా జిల్లా ఎస్పీని కలిసి ధన్యవాదాలు తెలిపిన బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి



మార్కాపురం మార్చి 23( శ్రీ చక్ర)మార్కాపురం:.నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ . సమస్యనుసమర్థవంతం గా.నియంత్రించినందుకు జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజుకు బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.. మార్కాపురంలోని తన కార్యాలయంలో ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన ఏలూరి.. ఈ సందర్భంగా నగరంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించేందుకు పోలీసులు తీసుకున్న చర్యలను ఆయన ప్రత్యేకంగా అభినందిస్తూ ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. వివరాల్లోకి వెళితే, మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత పట్టణంలో వాహనాల రద్దీ గణనీయంగా పెరగడంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమైంది. ఈ సమస్యను పరిష్కరించాలనే ఉద్దేశంతో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ సూచనల మేరకు జనవరి 5వ తేదీన మార్కాపురంలో నిర్వహించిన మొదటి గ్రీవెన్స్ కార్యక్రమంలో డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు. ఆ కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జ్ ఎస్పీ హర్షవర్ధన్ రాజుకి ట్రాఫిక్ సమస్యపై తొలి వినతిపత్రాన్ని సమర్పించారు. ఆ విన్నపాన్ని సానుకూలంగా పరిగణించిన జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి, ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు ప్రారంభించింది. ముఖ్యంగా ట్రాఫిక్ నియంత్రణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ట్రాఫిక్ కంట్రోల్ సిగ్నలింగ్ సిస్టమ్‌ను మార్చి 16వ తేదీన పట్టణంలో ఏర్పాటు చేసింది. ఈ వ్యవస్థ అమల్లోకి వచ్చిన తర్వాత ట్రాఫిక్ రద్దీ గణనీయంగా తగ్గి, వాహనదారులకు సౌకర్యవంతమైన రాకపోకలు సాగుతున్నాయి.. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజును కలిసిన డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి, ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా పోలీస్ యంత్రాంగం చూపుతున్న చురుకుదనాన్ని ప్రశంసించారు. ప్రజల నుంచి వచ్చిన అభ్యర్థనలను పరిగణనలోకి తీసుకుని తక్షణ చర్యలు చేపట్టడం అభినందనీయమని తెలిపారు.అలాగే, భవిష్యత్తులో కూడా పట్టణ అభివృద్ధి దిశగా ఇలాంటి చర్యలు కొనసాగించాలని, ట్రాఫిక్ నియంత్రణతో పాటు రోడ్డు భద్రతపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆయన ఎస్పీని కోరారు. ప్రజల సౌకర్యం కోసం ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి పనిచేస్తేనే మంచి ఫలితాలు సాధ్యమవుతాయని ఈ సందర్భంగా ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.. కాగా ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు బాదం కిషోర్, మురళి తదితరులు పాల్గొన్నారు.


## గ్యాస్ కొరత తీర్చండి సబ్ కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన హోటల్..స్వీట్.షాప్ .రెస్టారెంట్.యజమానులు



మార్కాపురం మార్చి 23 (శ్రీ చక్ర)మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ ని కలిసి వినతి పత్రం ఇచ్చిన మార్కాపురం హోటల్స్,స్వీట్ షాప్ అధినేతలు గ్యాస్ కొరత వలన చాలా ఇబ్బంది పడుతున్నామని వారు జెసికి తెలిపారు, మాకు కమర్షియల్ గ్యాస్ ఇప్పించేలా చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ వినతి పత్రం ఇచ్చిన వారిలో నటరాజ్ హోటల్ ప్రసాద్, స్పైసి రెస్టారెంట్ మధు, అభిరుచి రెస్టారెంట్ ప్రదీప్, నవరంగ్ రెస్టారెంట్రవ్వుణ్మరియుపట్టణంలోని హోటల్స్ యజమానులు స్వీట్ షాప్ యజమానులు పాల్గొన్నారు.

## అధ్యక్షులు గౌరవ అధ్యక్షులను సన్మానించిన యాదవ. సంఘం నాయకులు

మార్కాపురం మార్చి 23 ( శ్రీ చక్ర)మార్కాపురం.వేణుతల. కాటంరాజు గంగాభవాని తిరుణాల సందర్భంగా విచ్చేసినటువంటి 1,50,000 పైగా భక్తులందరికీ వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయడంతో పాటు నిర్విఘ్నంగా పండుగ నిర్వహించేందుకు తీవ్రమైనటువంటి కృషి సల్పిన ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు పి ఎల్ పి యాదవును అధ్యక్షులు గుమ్మా గంగరాజు యాదవును ఘనంగా సన్మానించిన బీసీవై పార్టీ ఎర్రగొండపాలెం మార్కాపురం నియోజకవర్గాల ఇన్చార్జులు ఆత్మానంద్ యాదవ్, న్యాయవాది విజయ వర్ధన్ యాదవ్.ఆత్మనంద యాదవ్ మాట్లాడుతూ అత్యంత జన సమర్థంగా ఉన్నటువంటి కాటమరాజు.గంగమ్మ.తిరుణాలను తమ కమిటీ సభ్యుల యొక్క సంపూర్ణ సహాయ సహకారాలతో భక్తులు దాతల యొక్క ఆర్థిక హార్థిక సహకారంతో తెలుగుదేశం పార్టీ ప్రభలు రెండు, బీసీవై పార్టీఎ ప్రభ ఒకటి, వైయస్సార్సీపి ప్రభ ఒకటి నిర్వహించడానికి అన్ని విధాలుగా సహకరించడంతో తమ పని సులువు అయిందని వారు తెలియపరిచారు. బీసీవై పార్టీ యొక్క ఎలక్ట్రికల్ ప్రభా వద్దకు సుమారు 25 వేల మంది పార్టీ అభిమానులు యాదవులు భక్తులు విచ్చేసి జరిగినటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారని, కమిటీ వారు తమ ప్రభు వద్దకు మిగతా ప్రభావం దగ్గరికి వెళ్లినట్టుగానే విచ్చేసి ఆలయ అభివృద్ధికి తమపార్టీ తరఫున సహకారాలు ఇవ్వాలనికోరారర.తమ పార్టీ అధినేత శ్రీ బోడే రామచంద్ర యాదవ్ గారితో సంప్రదింపులు ఆల బోనర్నిర్మానంలో తమ వంతుగా పూర్తిస్థాయిలో భారీ స్థాయిలో సహకరించేందుక ప్రయత్నిస్తామని విజయవర్ధన్ యాదవ్ తెలియజేశారు



## దొమ్మేటి ఆశయ సాధనకు కృషి చేద్దాం.మంత్రి సుభాష్ తండ్రి సత్యం
## కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు .సిఎం చంద్రబాబు చిత్ర పటానికి పాలాభిషేకం





కాజులూరు, మార్చి 23( శ్రీచక్ర) శెట్టిబలిజ జాతి పితామహుడు,సామాజిక విప్లవ నాయకులు, శెట్టిబలిజ సంక్షేమ సంఘ స్థాపకులు హ దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కాజులూరు మండలంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. శెట్టిబలిజ సంఘ నాయకులు, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం కాజులూరు మండలం దుగ్గుదూరులోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఏర్పాటుతో బలహీన వర్గాల ఆత్మగౌరవ జ్యోతి వెలిగించిన మహనీయులు దొమ్మేటి వెంకటరెడ్డి అని కీర్తించారు. ఆయన చేసిన సామాజిక సేవలకు గుర్తుగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం పట్ల కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. దొమ్మేటి వెంకటరెడ్డి దేశ స్వాతంత్ర్యానికి పూర్వమే సామాజిక సేవతో పాటు, శెట్టిబలిజల అభ్యున్నతికి కృషి చేసి అందరి గుండెల్లో నిలిచారని గుర్తు చేశారు. చదువుతోనే సాధికారత అనే సత్యాన్ని, విద్య యొక్క ప్రాముఖ్యతను ఆరోజుల్లోనే చాటి చెప్పారన్నారు. సామాన్యులపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించి, తన వారందరికీ ధైర్యాన్ని ఇచ్చిన ధైర్యశాలి శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి గారని కీర్తించారు. జయంతి సందర్భంగా ఆయనను స్మరించుకుని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. శెట్టి బలిజల జాతి గౌరవాన్ని నిలబెట్టిన శ్రీ దొమ్మేటి వెంకటరెడ్డి ఆదర్శప్రాయులన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంతరాయ్, కూటమి పార్టీ నాయకులు, పెద్ద ఎత్తున శెట్టిబలిజ సంగీయులు తదితరులు పాల్గొన్నారు. తొలుత దొమ్మేటి వెంకటరెడ్డి రాష్ట్ర గౌరవం కల్పించిన సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం దొమ్మేటి వెంకటరెడ్డి విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి నివాళులర్పించారు.

## ఘనంగా టిడిపి నేత వీర్రాజు చౌదరి తనయుడు శ్రీహరి చౌదరి జన్మదిన వేడుకలు!
## నారా లోకేష్ యువజన ఫౌండేషన్ కార్యాలయంలో వేడుకలు





పలుచోట్ల ఫ్రూట్స్, స్వీట్లు,బట్టలు పంపిణీ. కాజులూరు, మార్చి 23( శ్రీచక్ర)కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన సీనియర్ టిడిపి నేత రాష్ట్ర నారా లోకేష్ యువజన ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు డా: చంద్రు వీర్రాజు చౌదరి తనయుడు చంద్రు శ్రీహరి చౌదరి పుట్టినరోజు రోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈమేరకు నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు ,రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొట్లూరి సత్యవతి ,ఫౌండేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చంద్రు వీర్రాజు చౌదరిలు హాజరై తొలుత వీర్రాజు చౌదరి కేక్ కట్ చేసి స్థానిక వినాయక గుడి వద్ద శ్రీహరి చౌదరి పుట్టినరోజు పురస్కరించుకుని అభిషేకాలు చేయించారు. ఈసందర్భంగా అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీ ద్వారా పేదలకు టిఫిన్లు మధ్యాహ్నం భోజనం సాయంత్రం టిఫిన్లు ఏర్పాటు చేశారు. అదేవిధంగా పేదలకు చీరలు దుప్పట్లు ఐదు కేజీల రైస్ బస్తాలు పంపిణీ చేశారు. పలు చోట్ల ఫ్రూట్, రొట్టెలు పంపిణీ చేశారు.ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు మాట్లాడుతూ చంద్రు వీర్రాజు చౌదరి, భాగ్యలక్ష్మి దంపతుల కుమారుడు చంద్రు శ్రీహరి చౌదరికి రాష్ట్ర కమిటీ తరపున తన తరపున హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు . శ్రీహరి చౌదరి పుట్టినరోజు సందర్భంగా హంగు, ఆర్భాటాలకు పోకుండా ప్రతి పేదవారికి అండగా ఉండాలని, అదేవిధంగా రామచంద్రపురంలో చంద్రు వీర్రాజు అనేక సేవా కార్యక్రమాలతో గత ఐదు సంవత్సరాలు నుంచి పేదలకు అండగా ఉంటూ తెలుగుదేశం పార్టీని, నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ని ముందుకు తీసుకు వెళుతున్న తీరు అమోఘమని కొనియాడారు .ఈ కార్యక్రమంలో కాలాడి వెంకటేష్ ,పేర్ల సత్తిబాబు, పేర్ల సంతోష్ కుమార్, ఫౌండేషన్ సభ్యులు వీర్రాజు చౌదరి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## పశు సంరక్షణతో రైతు కుటుంబానికి ఆర్థిక బలం.

### రైతు - పశుసంపద అభివృద్ధి కూటమి ప్రభుత్వ లక్ష్యం
### రైతు సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి






రామచంద్రపురం, మార్చి 23( శ్రీచక్ర)పశు సంరక్షణతోనే రైతుల కుటుంబాలకు ఆర్థిక బలం చేకూరుతుందని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. వెల్ల గ్రామంలో మార్కెట్ కమిటీ ద్రాక్షారామ ద్వారా జరిగిన ఉచిత పశువైద్య శిబిరానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అలాగే మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ లు కార్యక్రమం లో పాల్గొని మాట్లాడారు. నియోజకవర్గం రైతు సంఘం అధ్యక్షుడు బలుసు శివప్రసాద్,వెల్ల గ్రామం ప్రెసిడెంట్, ఎంపీటీసీ, కూటమి పార్టీ నాయకులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. రైతులకు ఉచితంగా మినరల్ మిక్చర్, డి వార్మింగ్, లివర్ టానిక్స్, ముఖ్య అతిథులు చేతుల మీదుగా పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులను ఉద్దేశించి వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ వెల్ల గ్రామానికి మార్కెట్ కమిటీ ద్వారా సమకూర్చే 15 వేల రూపాయల మందులు వెల్ల గ్రామానికి కేటాయించడం జరిగిందన్నారు. ఇక్కడ పశు సంపద ఎక్కువగా ఉన్నందువలన రైతులు ఈ యొక్క అవకాశాన్ని వినియోగించుకొని, పాడి పరిశ్రమ అభివృద్ధి చేయడానికి పాటుపడాలని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన ఈ ఉచిత ఫెర్టిలిటీ అండ్ హెల్త్ క్యాంపు రైతులందరూ ఉపయోగించు కోవాలన్నారు. పశు ఆరోగ్య సమస్యలు ఈ క్యాంపు ద్వారా ఉపయోగించుకొని రైతులు అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెల్ల చాలా పెద్ద గ్రామం, అలాగే రైతులు కూడా ఇక్కడ ఎక్కువమంది ఉన్నారు కాబట్టి ఈ క్యాంపు ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు , సెక్రటరీ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో టిబి సేవలకు ఉత్తమ పురస్కారం



రామచంద్రపురం, మార్చి 23( శ్రీచక్ర) రామచంద్రపురంలో గల ఏరియా ఆసుపత్రిలో క్షయ రోగులకు సేవలు అందించినందుకు గాను ఉత్తమ సేవా పురస్కారం దక్కింది. ఈమేరకు ఈ పురస్కారాన్ని విజయవాడలో జేడీ క్షయవ్యాధి విభాగం నుండి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి చెందిన టీబీ సూపర్వైజర్ లీలావతి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. దీంతో ఉత్తం పరిష్కారం దక్కినందుకుగాను ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ ప్రవీణ్, రామచంద్రపురం పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు , ఏరియా ఆసుపత్రి పర్యవేక్షకులు గొల్లపల్లి కృష్ణ, ఏరియా ఆసుపత్రి సిబ్బంది తదితరులు సందర్భంగా ప్రశంసలతో పాటు అభినందనలు తెలియజేశారు.

## పంచాయతీ డవలెప్మెంటు ప్లాన్ పై శిక్షణ:ఎంపిడివో



కాజులూరు, మార్చి 23 (శ్రీచక్ర)మండల ప్రజా పరిషత్ కాజులూరు మీటింగ్ హాల్ నందు మంగళవారం ఉదయం 10.00 గంటల నుండి పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్ పై శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు పేర్కొన్నారు.ఈమేరకు ఆయన సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈకార్యక్రమం ఎంపిపి, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు, సర్పంచులకు, మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు, డిజిటల్ అసిస్టెంట్ లతో పాటు వెలుగు సిబ్బంది విఒఎ లకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## ప్రపంచం మెచ్చిన నాయకుడు ప్రధాని నరేంద్ర మోడీ

**దేశాన్ని అత్యధిక కాలం ప్రధానిగా చేసిన మహా నాయకుడు మోడీ**
**బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి.**






మార్కాపురం మార్చి 23 ( శ్రీ చక్ర)మార్కాపురం..దేశ రాజకీయ చరిత్రలో.అత్యధికకాలం .పరిపాలించిన ప్రజా నాయకుడిగా నరేంద్ర మోడీనేనని బిజెపి రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరీ రామచంద్ర రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ మూడుసార్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, మూడుసార్లు దేశ ప్రధానిగా సేవలందించిన ప్రజానాయకుడు నరేంద్ర మోడీ అని అన్నారు. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తూ ప్రపంచానికి పెద్దన్న పాత్ర పోషిస్తున్నాడని చెప్పారు. కరోనా లాంటి సంక్షోభం కాలంలో దేశాన్ని సమర్ధవంతంగా నడిపించి ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి అని అన్నారు . కరోనా వ్యాక్సిన్ ను దేశ దేశ పౌరులకి కాకుండా, ప్రపంచానికి అందజేసి ఎంతో మందికి ప్రాణదాతగా నిలిచారని అన్నారు. ప్రపంచానికి నేనున్నానని సంకేతాన్ని పంపిన మహోన్నత వ్యక్తి నరేంద్ర మోడీ అని తెలిపారు. 8931 రోజులు పరిపాలించిన వ్యక్తిగా నరేంద్ర మోడీ.నిలిచారనిపేర్కొన్నారు .అనంతరం కేకు కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర మహిళా నాయకురాలు షేక్ షబానా, జిల్లా సెక్రటరీ మద్దెల లక్ష్మి.కృష్ణారావు, బొంతల కృష్ణ, శ్రీకాంత్ పలువురు బిజెపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సూర్య కిరణాల తేజస్సులో విరాజిల్లిన శ్రీ కోదండరాముడు

తిరుపతి,తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం 8 గంటలకు స్వామివారు సూర్యప్రభ వాహనంపై దేదీప్యమానంగా ప్రకాశించారు.ఆలయ నాలుగు మాడ వీధుల్లో వాహనసేవ వైభవంగా జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.సూర్యుడు తేజోనిధి. సకలరోగ నివారకుడు. ప్రకృతికి చైతన్యప్రదాత. వర్షాలు, వాటివల్ల పెరిగే సస్యాలు, చంద్రుడు, అతని వల్ల పెరిగే ఔషధాలు మొదలైనవన్నీ సూర్యతేజం వల్లనే వెలుగొందుతున్నాయి.తరువాత ఉదయం 10.30 నుండి 11.30 గంటల

## కొత్త జిల్లాల వారీగా జడ్పీలకు రంగం సిద్ధం

విజయవాడ, మార్చి 23, ఆంధ్రప్రదేశ్‌లో పాలనా వికేంద్రీకరణ దిశగా మరో కీలక అడుగు పడబోతోంది. కేవలం రెవెన్యూ జిల్లాలకే పరిమితం కాకుండా, స్థానిక సంస్థల పరిధిలోనూ సమూల మార్పులకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ముఖ్యంగా జిల్లా పరిషత్తుల పునర్విభజన ప్రక్రియ ద్వారా గ్రామీణ పాలనను మరింత ప్రజలకు చేరువ చేసేందుకు రంగం సిద్ధమైంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 13 జిల్లాలను 26 జిల్లాలుగా మార్చినప్పుడు, అది కేవలం రెవెన్యూ, పోలీసు యంత్రాంగానికే పరిమితమైంది. కానీ, క్షేత్రస్థాయిలో నిధుల మంజూరు, గ్రామీణాభివృద్ధి పథకాల అమలులో కీలక పాత్ర పోషించే జిల్లా పరిషత్తులు మాత్రం పాత 13 జిల్లాల ప్రాతిపదికనే కొనసాగుతున్నాయి. ఇప్పుడు ఆ పరిస్థితి మారబోతోంది. కొత్తగా ఏర్పడిన మార్కాపురం, పోలవరం జిల్లాలతో కలిపి రాష్ట్రంలోని 28 జిల్లాల్లోనూ ప్రత్యేక జిల్లా పరిషత్తులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.జిల్లా పరిషత్తుల పునర్విభజన కేవలం రాజకీయ నిర్ణయం మాత్రమే కాదు, అది ఒక రాజ్యాంగబద్ధమైన ఆవశ్యకత. ప్రస్తుత జడ్పీ పాలకవర్గాల గడువు ఈ ఏడాది సెప్టెంబరు 24తో ముగియనుంది. చట్టప్రకారం, గడువు ముగిసేలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం ప్రకారం, ప్రతి జిల్లాకు ఒక జిల్లా పరిషత్తు ఉండాలి. ప్రస్తుతం ఉన్న 13 జడ్పీలు 28 జిల్లాలను కవర్ చేయడం సాంకేతికంగా, పరిపాలనాపరంగా ఇబ్బందికరంగా మారింది. 15వ ఆర్థిక సంఘం నిధులు లేదా ఇతర కేంద్ర పథకాల నిధులు జిల్లా జనాభా, భౌగోళిక విస్తీర్ణం ఆధారంగా జిల్లా పరిషత్తులకు అందుతాయి. కొత్త జడ్పీలు ఏర్పడితే, వెనుకబడిన ప్రాంతాలకు నిధులు నేరుగా అందే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం ఈ ప్రక్రియ ముందున్న అతిపెద్ద సవాలు జనగణన. ఏప్రిల్ 1 నుంచి జనగణన ప్రారంభం కానున్న నేపథ్యంలో, కేంద్ర నిబంధనల ప్రకారం జిల్లాలు లేదా మండలాల సరిహద్దులను మార్చడానికి వీల్లేదు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై కేంద్రానికి ప్రత్యేక విజ్ఞప్తి చేయాలని భావిస్తోంది. "కొత్త జిల్లాల్లో జడ్పీలు ఏర్పాటు చేయకపోతే ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు" అనే పాయింట్‌ను ప్రభుత్వం బలంగా వినిపించనుంది. కేంద్రం మినహాయింపు ఇస్తేనే, నోటిఫికేషన్ విడుదల చేసి జడ్పీల విభజనను పూర్తి చేసే అవకాశం ఉంటుంది.ప్రస్తుతం రాష్ట్రంలో 13 మంది జడ్పీ చైర్మన్లు మాత్రమే ఉన్నారు. పునర్విభజన జరిగితే ఆ సంఖ్య 28కి పెరుగుతుంది. ఇది రాజకీయంగా ద్వితీయ శ్రేణి నాయకత్వానికి పెద్దపీట వేస్తుంది. కలెక్టర్ కార్యాలయం ఒకచోట, జడ్పీ కార్యాలయం మరోచోట ఉండటం వల్ల ప్రస్తుతం సమన్వయ లోపం ఉంది. కొత్త జడ్పీలు వస్తే, జిల్లా అభివృద్ధి ప్రణాళికలు మరింత వేగంగా అమలు అవుతాయి. కొత్త జడ్పీల ఏర్పాటులో మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను మినహాయించి కేవలం గ్రామీణ ప్రాంతాలనే పరిగణనలోకి తీసుకుంటారు. దీనివల్ల గ్రామీణ సమస్యలపై ఫోకస్ పెంచే అవకాశం ఉంటుంది.

## కొత్తూరు మండల కేంద్రంలో ముమ్మరంగా పోలీసుల తనిఖీలు

### వాహనచోదకులకు అవగాహన కల్పించిన ఎస్ఐ కె. వెంకటేష్

శ్రీకాకుళం కొత్తూరు మండలం : మండల కేంద్రం కొత్తూరులో స్థానిక ఎస్ఐ కె వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం స్థానిక శ్రీకాకుళం రోడ్డులో ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించి విజిబుల్ పోలిసింగ్ పై వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, బైక్ లు నడిపేవారికి తప్పకుండా హెల్మెట్ ఉండాలని సూచించారు. గంజాయి, మత్తు పదార్థాలు అక్రమంగా రవాణా చేయటం నేరమని వాహనాలకు సరియైన పత్రాలు లేనివారి దగ్గర, డ్రైవింగ్ లైసెన్స్ లు లేని వారి నుండి అపరాధ రుసుము వసూలు చేశార్డు భద్రత నియమాలు పాటించి సురక్షిత ప్రయాణాలు చేసుకోవాలని ఎస్సై కె.వెంకటేష్ వారికి అవగాహన కల్పించారు.ఈ ముమ్మర తనిఖీల్లో కొత్తూరు ఏఎస్సై గోవిందరావు, హెడ్ కానిస్టేబుల్ తిరుపతిరావుతో పాటు మిగతా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన మార్కాపురం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్.పోలీస్ కార్యాలయ నిర్మాణం దిశగా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ





మార్కాపురం మార్చి 23 ( శ్రీ చక్ర,)మార్కాపురం జిల్లాలో జిల్లా పోలీస్ కార్యాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేసే క్రమంలో, మార్కాపురం?పొదిలి ప్రధాన రహదారిపై రాయవరం గ్రామ సమీపంలో ఉన్న సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు, ఐపీఎస్. పరిశీలించారు..ఈ సందర్భంగా భూమి స్థితి, రవాణా సౌకర్యాల అందుబాటు, భద్రతా పరమైన అంశాలు, ప్రజలకు చేరువ, అలాగే భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని అభివృద్ధి అవకాశాలను సమీక్షించారు. జిల్లా పోలీస్ కార్యాలయం, ఎస్పీ కార్యాలయం, పోలీస్ పరేడ్ గ్రౌండ్, ఆర్మ్డ్ రిజర్వ్ (ఏఆర్) కార్యాలయం వంటి కీలక విభాగాలను ఏర్పాటు చేయడానికి అనువైన పరిస్థితులపై జిల్లా ఎస్పీ అధికారులతో చర్చించారు. ప్రజలకు మరింత వేగవంతమైన మరియు సమర్థవంతమైన పోలీస్ సేవలు అందించే అవకాశం ఉందన్నారు..అయితే, ప్రస్తుతంగా పరిశీలించిన భూమికి తోడు ఇంకా చదునైన మరియు అన్ని విధాలుగా అనుకూలమైన ప్రత్యామ్నాయ ప్రదేశాలను కూడా గుర్తించి పరిశీలించాలని సంబంధిత రెవిన్యూ శాఖ మరియు పోలీస్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఒంగోలు డిఎస్పీ యు.నాగరాజు, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, మార్కాపురం సీఐ సుబ్బారావు, మార్కాపురం రూరల్ ఎస్సై వేమన, సంబంధిత రెవెన్యూ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## కన్నబాబుకు వ్యతిరేకంగా కాంట్రాక్టర్లు...

విజయవాడ, మార్చి 23, ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి పనులు ఊపందుకున్నాయి. ఈ పనులు ఇదే వేగంతో కొనసాగాలని, 2029 ఎన్నికల నాటికి అమరావతి పూర్తి చేయాలని చాలా మంది కోరుకుంటున్నారు. అయితే ఇలాంటి సమయంలో ఏపీసీఆర్డీఏ కమిషనర్ కన్నబాబు బదిలీ కావడం రాజకీయ, పరిపాలనా వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. 2025 జనవరిలో బాధ్యతలు చేపట్టిన ఆయన, కేవలం 14 నెలల కాలంలోనే బదిలీ కావడం ఆశ్చర్యం కలిగిస్తోంది. అంతకుముందు ఉన్న కాటమనేని భాస్కర్ కూడా కేవలం 7-8 నెలలు మాత్రమే పనిచేశారు. అమరావతి వంటి భారీ ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ఇలా తరచుగా కమిషనర్లను మార్చడం వల్ల పనుల వేగంపై ప్రభావం పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది.కన్నబాబు బదిలీ వెనుక అధికారికంగా ఎలాంటి సమాచారమూ లేదు. అయితే ఆయన బదిలీకి అనేక కారణాలున్నాయని అమరావతి వర్గాలు చెప్తున్నాయి. ముఖ్యంగా కన్నబాబు అమరావతి పనులను పర్యవేక్షించడానికి ఒక 'డాష్ బోర్డు'ను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఏ కాంట్రాక్టర్ ఎంత శాతం పని పూర్తి చేశారో స్పష్టంగా తెలిసేది. కొంతమంది కాంట్రాక్టర్లు కేవలం 5 నుంచి 20శాతం మాత్రమే పనులు పూర్తి చేసినట్లు ఇందులో తేలింది. ఈ పారదర్శకత వల్ల ఇబ్బంది పడ్డ కొందరు కాంట్రాక్టర్లు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చారని సమాచారం.కన్నబాబు ప్రవేశపెట్టిన కొత్త సాఫ్ట్‌వేర్ విధానం వల్ల కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని, దీనిపై వారు సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేశారని తెలుస్తోంది. మాజీ సీఎస్ ఒకరు కొందరు ఐఏఎస్ అధికారులతో నిర్వహించిన రహస్య సమావేశానికి కన్నబాబు హాజరయ్యారనే రూమర్ కూడా ఉంది, అయితే ఇందులో ఎంతవరకు నిజం ఉందనేది తెలీదు. ప్రారంభంలో ఆయనపై రైతుల సమస్యల పట్ల అవగాహన లేదనే విమర్శలు వచ్చాయి. అయితే తర్వాత ఆయన చాలా సమస్యలను పరిష్కరించారు. అయినా ఆయన బదిలీ కావడం పలువురిని ఆశ్చర్యపరిచింది.అమరావతి నిర్మాణం అంటే కేవలం రోడ్లు, బిల్డింగ్‌లే కాదు.. ఇందులో భూ సమీకరణ, పర్యావరణ అంశాలు, టెక్నికల్ ఇష్యూస్ వంటి ఎన్నో సంక్లిష్టతలు ఉన్నాయి. కన్నబాబు స్థానంలో విజయరామరాజు నియమితులయ్యారు. ఆయన ఎంత సమర్థుడైనప్పటికీ, ఇంతటి సంక్లిష్టమైన ప్రాజెక్టుపై పూర్తి అవగాహన పెంచుకోవడానికి కనీసం ఏడాది సమయం పట్టవచ్చు. ఇది పనుల పురోగతిని మందగించేలా చేసే అవకాశం ఉంది. ఒక కీలకమైన ప్రాజెక్టు పూర్తి కావాలంటే కనీసం 3-4 ఏళ్ల పాటు ఒకే కమిషనర్‌ను కొనసాగిస్తే బాగుంటుంది. ఇలా తరచూ మార్పులు చేయడం వల్ల ప్రాజెక్టు లక్ష్యాలు దెబ్బతినే ప్రమాదం ఉంది.అయితే కన్నబాబు ఆకస్మిక బదిలీ వెనుక అనేక రకాల ప్రచారాలు ఉన్నాయి. అధికార వర్గాల్లో సైతం విస్మయం వ్యక్తం అవుతోంది. రాజకీయ కారణాలతోనే కన్నబాబు బదిలీ జరిగిందన్నది ప్రధాన అనుమానం. ఇటీవల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో సిఎస్ గా పనిచేసిన వ్యక్తి ఒక ఉన్నత స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి వచ్చేందుకు అవసరమైన సలహాలు సూచనల కోసమే ఈ సమావేశం పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. ఈ సమావేశానికి కన్నబాబు హాజరయ్యారని ఒక టాక్ అయితే ఉంది. ఇది తెలిసి ప్రభుత్వం వేటు వేసిందని ప్రచారంలో ఉంది. కానీ ఒక ఐఏఎస్ అధికారిగా సిఆర్డిఏ కమిషనర్ లాంటి పెద్ద పోస్టులో ఉండడం గొప్ప విషయం. అంతకంటే ఇంకా ఏం కావాలని ఆయన జగన్మోహన్ రెడ్డి ప్రాపకం కోసం ప్రయత్నిస్తారు అనేది ఒక అనుమానమే. అది అంత మాత్రం వాస్తవం కాదన్న వారు ఎక్కువ మంది ఉన్నారుమరోవైపు అమరావతి రైతుల నుంచి ఫిర్యాదులు రావడంతోనే కన్నబాబును మార్చారన్న ప్రచారం ఉంది. అయితే ఈ విషయంలో మాత్రం వాస్తవం ఉంది. కన్నబాబు ప్రారంభంలో బాధ్యతలు తీసుకున్న సమయంలో ఇటువంటి ఫిర్యాదులు వచ్చాయి. కానీ వాటన్నింటినీ అధిగమించి కన్నబాబు బాగానే సెట్ అయ్యారు సి ఆర్ డి ఏ కమిషనర్ గా. మరోవైపు కాంట్రాక్టర్ల ఫిర్యాదు నేపథ్యంలోనే బదిలీ చేశారన్న వాదన ఉంది. ఇటీవల కన్నబాబు ఒక సాఫ్ట్వేర్ తయారు చేశారు. అమరావతి పనులకు సంబంధించిన ప్రగతి ఎప్పటికప్పుడు గుర్తించే సాఫ్ట్వేర్ అన్నమాట. ఒక డాష్ బోర్డు మాదిరిగా ఆ సాఫ్ట్వేర్ తయారు చేశారు. అయితే దీనిపై కాంట్రాక్టర్లు ఆవేదనతో ఉన్నారు. ప్రభుత్వానికి ఫిర్యాదు చేయడంతోనే కన్నబాబును తొలగించారు అన్నది ఒక వాదన.అమరావతి రాజధాని అనేది ఒక వ్రతంలా చేయాలి. ఒక ఉద్యమంలా నిర్మాణం చేపట్టాలి. దేశంలోనే అతిపెద్ద ప్రాజెక్టు అది. అటువంటి ప్రాజెక్టుకు సిఆర్డిఏ కమిషనర్ కీలకం. కానీ ఇలా ఎప్పటికప్పుడు కమిషనర్లు మార్చడం ద్వారా ఆ ప్రభావం పనులపై పడుతుంది. ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం సరైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇప్పటికీ అమరావతి రాజధాని పనుల్లో జాప్యం జరుగుతోందన్న విమర్శలు వస్తున్నాయి. ఇటువంటి సమయంలో రకరకాల కారణాలు చెప్పి కమిషనర్లను మార్చడం మాత్రం సహేతుకం కాదని విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. అయితే ఇప్పుడు వస్తున్న కమిషనర్ విజయరామరాజు శాశ్వతమా? తాత్కాలికమా? అన్నది తెలియాల్సి ఉంది.

## చంద్రబాబును బుక్ చేసిన చిరంజీవి



విజయవాడ, మార్చి 23, తెలంగాణలో గద్దర్ అవార్డుల ప్రదానోత్సవంలో మెగాస్టార్ చిరంజీవిచేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. ఆయన నోటి నుంచి వచ్చిన కొన్ని మాటలు అభ్యంతరకరంగా ఉన్నాయి. అనవసరంగా ఆయన ఆ వ్యాఖ్యలు చేశారా? అని అనిపించేలా ఉన్నాయి. ఆయనకు ఎన్టీఆర్ జాతీయ అవార్డు ఇచ్చారు. అయితే చిరంజీవి నందమూరి తారక రామారావు గురించి ఒక్క ప్రస్తావన కూడా చేయలేదు. ఆయన పేరుతో అవార్డు తీసుకున్నందుకు ఒకటి రెండు మాటలు అయినా చెప్పి ఉండాల్సింది. కానీ ఎందుకో చిరంజీవి ఎన్టీఆర్ ప్రస్తావన తీసుకురాలేదు. సహజంగానే ఏదైనా అవార్డులు ఎవరి పేరు మీద అయినా తీసుకుంటే వారి గురించి ప్రస్తావించడం అనేది ముఖ్యం. కానీ ఎందుకో చిరంజీవి ఆ విషయంలో పొరపాటు చేసినట్టు కనిపించారు. అయితే వెంటనే దానిని సరిదిద్దుకున్నారు. ఎన్టీఆర్ అవార్డు తీసుకోవడం పై ట్వీట్ చేశారు. ఆయన పేరుతో అవార్డు తీసుకోవడం పై ఆనందం వ్యక్తం చేశారు.అయితే అదే వేదికపై పక్క రాష్ట్రం అని ఏపీని ఉద్దేశించి చిరంజీవి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆంధ్రప్రదేశ్ను పక్క రాష్ట్రం తో పోల్చడం ఏమిటని విమర్శలు వచ్చాయి. తెలంగాణ వేదికగా ఏపీ పక్క రాష్ట్రం కావచ్చు కానీ.. సాటి తెలుగు రాష్ట్రం. అందున సినిమా రంగానికి చెందిన వ్యక్తిగా ఆ మాట అనకూడదు. మరోవైపు కళారంగాన్ని ఆదరించడం, సినీ పరిశ్రమను ప్రోత్సహించడంలో పక్క రాష్ట్రం వెనుకంజలో ఉందని చిరంజీవి వ్యాఖ్యానించారు. అంటే నంది అవార్డులను ఇవ్వాలన్నది చిరంజీవి అభిమతం గా తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం అయ్యాయి..తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పక్కన ఉండగానే ఏపీ సీఎం చంద్రబాబు ప్రస్తావన తీసుకొచ్చారు చిరంజీవి. నంది అవార్డులను పునరుద్ధరించే విషయంలో చంద్రబాబు ఒక ఆలోచన చేయాలని విజ్ఞప్తి చేశారు. తద్వారా చంద్రబాబు నంది అవార్డులను నిలిపివేశారన్న అభిప్రాయం వచ్చేలా చిరంజీవి వ్యాఖ్యలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం గా పవన్ కళ్యాణ్ ఉన్నారు. ఆయన సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తి. ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్ అభిప్రాయం తీసుకుంటూ వస్తుందనలో సందేహం లేదు. అందులోనూ సినీ పరిశ్రమకు సంబంధించిన పూర్తి వ్యవహారాలన్నీ పవన్ కళ్యాణ్ చూస్తారు. సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేనకు చెందిన కందుల దుర్గేష్ ఉన్నారు. ఆ ఇద్దరికీ చెబితే ఇట్టే పని జరిగిపోతుంది. కానీ చిరంజీవి మాత్రం చంద్రబాబు ప్రస్తావన తీసుకురావడం విమర్శలకు తావిస్తోంది. అనవసరంగా చంద్రబాబును ఇందులో ఇన్వాల్వ్ చేయడం ఏమిటనేది ఒక ప్రశ్న. ఏపీలో నంది అవార్డులను నిలిపివేసింది జగన్మోహన్ రెడ్డి. వాస్తవానికి తెలుగుదేశం 2014లో అధికారంలోకి వచ్చిన తర్వాత నంది అవార్డులను ఇచ్చింది. అయితే 2017లో మొత్తం నాలుగు సంవత్సరాలకు సంబంధించి అవార్డులను ప్రదానం చేశారు. కానీ ఆ సమయంలో సొంతవారికి అవార్డులు ఇచ్చుకున్నారు అన్న విమర్శలు వచ్చాయి. ఇదే సినీ పరిశ్రమకు చెందిన చాలామంది వ్యక్తులు విమర్శలు చేశారు.. అటు తరువాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నంది అవార్డులను పూర్తిగా ఇవ్వలేదు. కానీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు కనీసం నోరు తెరవలేదు. పోనీ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సినీ పరిశ్రమకు చెందిన వ్యక్తులు ఎవరు సీఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలవలేదు. అటువంటప్పుడు నంది అవార్డుల విషయంలో చిరంజీవి ప్రత్యేకంగా ఇప్పుడు ఏపీ ప్రభుత్వాన్ని చిన్నచూపు చూసి మాట్లాడడం ఏమిటనేది ప్రశ్న.రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ ప్రభుత్వం విషయంలో సినీ పరిశ్రమ ఒకలా ఉంటుంది. ఏపీ ప్రభుత్వం విషయంలో మరోలా వ్యవహరిస్తోంది.

## విప్లవ వీరుడు భగత్ సింగ్ 95వ వర్ధంతి కార్యక్రమం



మార్కాపురం మార్చి 23 ( శ్రీ చక్ర)మార్కాపురం దేశ స్వాతంత్ర్య సమరంలో అమరుడిగా నిలిచిన విప్లవ వీరుడు భగత్ సింగ్ 95 వ వర్ధంతి కార్యక్రమం సోమవారం స్థానిక పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో జరిగింది.ఈ సందర్భంగా భగత్ సింగ్ చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి, ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.కార్యక్రమం లో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి షేక్ ఖాసిం మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్.చేసిన.త్యాగంచిరస్మరణీయమని అన్నారు. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా యువకుడిగా పోరాడి, దేశం కోసం తన ప్రాణాలను అర్పించిన గొప్ప వ్యక్తి అని, ఆయన ధైర్యం, దేశభక్తి ప్రతి తరానికి ఆదర్శమని కొనియాడారు. నేటి సమాజంలో పెరుగుతున్న అసమానతలు, అన్యాయాల నేపథ్యంలో భగత్ సింగ్ ఆలోచనలను మరింత ముందుకు తీసుకెళ్లాలని, ముఖ్యంగా ఆ బాధ్యత యువకులపై ఉందని ఆయన అన్నారు.అనంతరం జనసేన నాయకులు విజయరావు నరసింహారావు మాట్లాడుతూ, భగత్ సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా, సామాజిక మార్పుకు ప్రతీక అని అన్నారు. ఆయన స్వప్నించిన సమానత్వ సమాజం సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. దేశంలో శాంతి, సామరస్యాన్ని కాపాడుతూ ప్రజల హక్కుల కోసం పోరాడటం నిజమైన నివాళి అవుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ సీనియర్ నాయకులు అందే నాసరయ్య మరియు జనసేన పార్టీ నాయకులు సిరిగిరి శ్రీనివాసులు , ఆదినారాయణ , కంభం వెంకటరమణ, పిన్నెబోయిన శ్రీనివాసులు , సిపిఐ మరియు జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జనసేనలో అరవ రచ్చ

కడప, మార్చి 23, జనసేన పార్టీలో అంతర్గత పరిణామాలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా లైంగిక ఆరోపణలు ఎదుర్కొన్న రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం జనసేన అధిష్టానానికి, స్థానిక నాయకత్వానికి పెద్ద తలనొప్పిగా మారింది. పరిపాలనలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనదైన ముద్ర వేయాలని చూస్తుంటే, పార్టీలోని అంతర్గత విభేదాలు మాత్రం తీవ్రమవుతున్నాయి. తాజాగా అరవ శ్రీధర్ వ్యవహారం పార్టీలో సెగలు రేపుతోంది పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘించారనే ఆరోపణలతో ఆయనను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని అధిష్టానం ఆదేశాలు ఇచ్చింది. త్రిసభ్య కమిటీని కూడా వేసి విచారణ జరిపింది. ఈ క్రమంలో ఆయనపై కేసులు కూడా నమోదు అయ్యాయి. ఇక చర్యలు తీసుకున్నట్లు వార్తలు వచ్చినప్పటికీ, ఆయన మళ్ళీ పార్టీ జెండాతో కార్యక్రమాలు నిర్వహించడం వివాదానికి కేంద్రబిందువైంది. పార్టీ పరంగా ఆయన దూరంగా ఉండాలని అధిష్టానం చెప్పినా, శ్రీధర్ మాత్రం క్షేత్రస్థాయిలో జనసేన జెండాతో పర్యటనలు చేయడం స్థానిక నేతలను అయోమయంలో పడేస్తోంది.అరవ శ్రీధర్ తనకంటూ ఒక ప్రత్యేక వర్గాన్ని ఏర్పాటు చేసుకుని కార్యక్రమాలు నిర్వహిస్తుండటం సమాంతర వ్యవస్థగా మారిందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. ఇది కేడర్ మధ్య చీలికకు దారితీస్తోందని అధిష్టానానికి ఫిర్యాదులు అందుతున్నాయి. కొన్ని సందర్భాల్లో పార్టీ విధానాలకు విరుద్ధంగా వ్యక్తిగత నిర్ణయాలు తీసుకోవడం, ఇటీవల జరిగిన కొన్ని పార్టీ అంతర్గత సమావేశాల్లో అరవ శ్రీధర్ అంశం చర్చకు వచ్చినట్లు సమాచారం. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇప్పటికే కొంతమంది నేతలు ఆయనను హెచ్చరించినట్లు తెలుస్తోంది.పార్టీ నుండి ఎలాంటి పిలుపు లేకపోయినా, కీలక నాయకులు పాల్గొనే సభల్లో, కార్యక్రమాల్లో ఆయన ప్రత్యక్షం కావడం స్థానిక నేతలకు ఇబ్బందిగా మారింది. జనసేనను ఇరుకున పెట్టడానికి వైసిపి వంటి ప్రత్యర్థి పార్టీలకు అరవ శ్రీధర్ వ్యవహారం ఒక ఆయుధంగా మారింది. ఒకవైపు క్లీన్ ఇమేజ్ కోసం ప్రయత్నిస్తున్న జనసేనకు, అరవ శ్రీధర్ లాంటి వ్యక్తుల వల్ల కలిగే డ్యామేజ్ తక్కువేమీ కాదు.

## తిరుమలలో క్రెడిట్ వార్

తిరుమల, మార్చి 23, తిరుమలలో తాజాగా ప్రారంభమైన 'ఫుడ్ సేఫ్టీ ల్యాబ్' క్రెడిట్ విషయంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈ ల్యాబ్ ఏర్పాటు తన చొరవతోనే జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తప్పుడు ప్రచారం చేస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. 'క్రెడిట్ చోరీ' చేయడంలో చంద్రబాబు కొత్త రికార్డులు సృష్టిస్తున్నారంటూ ఎద్దేవా చేసింది.జగన్ హయాంలోనే పునాది: గత జగన్ ప్రభుత్వ హయాంలోనే తిరుమల నాణ్యతా ప్రమాణాల కోసం ల్యాబ్ ఏర్పాటు చేయాలని ఈూాంఎకి ప్రతిపాదనలు పంపినట్లు వైఎస్సార్సీపీ తెలిపింది.ఆగస్టు 2023లోనే ప్రకటన: దీనికి సంబంధించి ఆగస్టు 2023లో ఈూాంఎ సీఈఓ కమలవర్ధన్ రావు టీటీడీ అధికారులతో సమావేశమయ్యారని, ఆ రోజే ల్యాబ్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారని గుర్తు చేస్తూ ఒక వీడియోను విడుదల చేసింది.ట్విట్టర్ వేదికగా విమర్శలు: గత ప్రభుత్వం చేసిన కృషిని ఇప్పుడు తన ఖాతాలో వేసుకోవడం చంద్రబాబుకు అలవాటుగా మారిందని, ఇది ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని వైసీపీ ట్వీట్ చేసింది.తిరుమల లడ్డూ నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో భక్తుల నమ్మకాన్ని కాపాడేందుకు సుమారు టీటీడీ ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనిని సీఎం చంద్రబాబు ప్రారంభించగా, ఇది తమ హయాంలోనే మంజూరైన ప్రాజెక్టు అని వైసీపీ ఆధారాలతో సహా వాదిస్తోంది.

# పెద్దలనాటి 'చద్దన్నం'.. సమ్మర్ లో ఇలా టేస్టీగా..



ఇటీవల గ్యాస్ సంక్షోభం తలెత్తిన నేపథ్యంలో చాలామంది టిఫిన్స్ చేసుకోవడం బాగా తగ్గించేశారు. మరికొంతమంది వేసవి కారణంగా నూనె వంటకాలకు దూరంగా ఉ ంటున్నారు. ఇంకొంతమంది ఆరోగ్యకరమైన ఆహారాన్ని తీసుకునేందుకు ఇష్ట పడుతున్నారు. అయితే పాతకాలంలో పెద్దలు తిన్న ఆరోగ్యమైన చద్దన్నం.. ఇప్పుడు ట్రెండ్ అవుతోంది. ప్రస్తుతం మారుతున్న జీవనశైలి కారణంగా పాతకాలం నాటి వంటలను తినేందుకు ప్రజలు ఆసక్తి చూపిస్తున్నారు. ఇప్పుడు అనేక ప్రాంతాల్లో చద్దన్నం స్టాల్స్ పెట్టి మరి ఈ వంటకాన్ని అమ్మేస్తున్నారు. అయితే మరి ఈ టేస్టీ, ఆరోగ్యకరమైన చద్దన్నాన్ని ఎలా తయారు చేసుకోవాలి..? కావాల్సిన పదార్థాలు ఏంటి..? చద్దన్నం తయారీకి కావాల్సిన పదార్థాలు చూస్తే.. అన్నం తగినంత, వేడినీళు ్లు, పాలు, మజ్జిగ, ఉల్లిపాయలు ఒకటి, పచ్చి మిర్చి తగినన్ని, ఉ ప్పు రుచికి సరిపడా తీసుకోవాలి. ఇక చద్దన్నం తయారీ విధానం చూస్తే.. ఇప్పుడు ఓ గిన్నెలో మెత్తగా ఉడికించిన అన్నం తీసుకోవాలి. అందులో వేడినీళ్లు పోయాలి. ఇప్పుడు మిక్సింగ్ చేసుకోవాలి. ఈ మిశ్రమంలో బాగా మరిగించిన



పాలను పోసి కలుపుకోవాలి. ఇప్పుడు అన్నం మిశ్రమం వేడి తగ్గిన తర్వాత అందులో మజ్జిగ లేదా పెరుగును లూజ్ గా చేసి అందులో పోసి మిక్సింగ్ చేసుకోవాలి. ం ఇప్పుడు ఆ మిశ్రమంలో ఉల్లిపాయను ముక్కలుగా కట్ చేసి ఆ మిశ్రమంలో కలిపేసుకోవాలి. దాంతోపాటు పచ్చిమిర్చి కట్ చేసి కలుపుకోవాలి. ఇప్పుడు ఆ మిశ్రమంపై మూత పెట్టి రాత్రంతా అలా పక్కనపెట్టుకోవాలి. మట్టిపాత్ర అయితే మరింత ఆరోగ్య ప్రయోజకరం అని నిపుణులు చెబుతున్నారు. ఇప్పుడు అందులో రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలిపి ప్లేట్ లోకి తీసుకుంటే చాలు.. ఎంతో టేస్టీ ప్రో బయోటిక్ చద్దన్నం రెడీ అయినట్టే..

# మళ్లీ మళ్లీ తినాలనిపించే "పీతల బిర్యానీ" ఎలా చేయాలంటే..?

మాంసాహార ప్రియులకు చికెన్, మటన్‌తో పాటు సీఫుడ్‌లో పీతలు ప్రత్యేక స్థానం సంపాదించుకున్నాయి. పీతలు వండటం కొంచెం కష్టంగా అనిపించినా, వాటి రుచి మాత్రం అద్భుతంగా ఉంటుంది. ముఖ్యంగా బిర్యానీ ప్రియులకు పీతల బిర్యానీ ఒక కొత్త అనుభూతి లాంటిది. ఒకసారి రుచి చూస్తే మళ్లీ మళ్లీ తినాలని అనిపించే ఈ వంటకం ఇప్పుడు ఇంట్లోనే సులభంగా చేసుకోవచ్చు.పీతల మాంసం తీయగా, సాఫ్ట్‌గా ఉండటం వల్ల బిర్యానీలో ప్రత్యేకమైన ఫ్లేవర్ వస్తుంది. ఇతర సీఫుడ్‌లతో పోలిస్తే పీతలు కాస్త కష్టమైనా, వాటితో చేసే బిర్యానీ మాత్రం రిచ్ టేస్ట్ ఇస్తుంది. పీతల సీజన్‌లో ఈ వంటకం మరింత రుచిగా ఉంటుంది. ఇక పీతల బిర్యానీ తయారీ కాస్త శ్రమ పడాల్సిన వంటకం అయినా.. చివరికి వచ్చే రుచి మాత్రం అద్భుతం. ఇంట్లోనే హోటల్ స్టైల్ బిర్యానీ చేయాలనుకుంటే తప్పకుండా ఈ రెసిపీ ట్రై చేయండి..కావలసిన పదార్థాలు..బాస్మతి బియ్యం – 2 గ్లాసులుపీతలు – 8–10 (శుభ్రం చేసినవి)నూనె/నెయ్యి – 4 టేబుల్ స్పూన్లుఉల్లిపాయలు – 2 (సన్నగా తరిగినవి)టమాటాలు – 2 పచ్చిమిర్చి – 3–4 అల్లం వెల్లుల్లి పేస్ట్ – 1 టేబుల్ స్పూన్ కారం, పసుపు, బిర్యానీ మసాలా – తగినంత పెరుగు –½ కప్పు పుదీనా, కొత్తిమీర – కొద్దిగా గరం మసాలా (లవంగాలు, యాలకులు, దాల్చిన చెక్క)నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్ ఉప్పు – రుచికి సరిపడాతయారీ విధానం..బాస్మతి



బియ్యాన్ని కడిగి 30 నిమిషాలు నానబెట్టాలి. తర్వాత 70% ఉడికేలా ఉడికించి పక్కన పెట్టాలి.పీతలను బాగా కడిగి, బొక్కలు తీసి ముక్కలుగా కట్ చేయాలి. కొంచెం ఉప్పు, పసుపు వేసి మెరినేట్ చేస్తే వాసన తగ్గుతుంది.పాన్‌లో నూనె వేసి గరం మసాలా వేయించి, ఉల్లిపాయలు గోల్డెన్ బ్రౌన్ అయ్యే వరకు వేయించాలి. తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్, పచ్చిమిర్చి, టమాటా వేసి బాగా కలపాలి.ఇప్పుడు పీతల ముక్కలు వేసి కారం, పసుపు, ఉప్పు, బిర్యానీ మసాలా వేసి బాగా కలపాలి. పెరుగు వేసి 10–15 నిమిషాలు ఉడికించాలి.పీతల కూరపై బియ్యాన్ని లేయర్లుగా వేసి, పుదీనా, కొత్తిమీర, నెయ్యి, నిమ్మరసం చల్లి మూత పెట్టి సిమ్‌లో 15 నిమిషాలు దమ్ చేయాలి.పీతలను ఎక్కువగా ఉడికించకండి, లేదంటే మాంసం గట్టిగా అవుతుందికొంచెం కొబ్బరి పాలు కలిపితే రుచి ఇంకా పెరుగుతుందిఫ్రైడ్ ఉల్లిపాయలు (బిరిస్తా) వేసుకుంటే హోటల్ స్టైల్ టేస్ట్ వస్తుందిస్పైసీగా కావాలంటే గ్రీన్ చిల్లీ పేస్ట్ ఉపయోగించండిప్రెషర్ కుకర్‌లో కాకుండా హాండీలో దమ్ చేస్తే మంచి ఫ్లేవర్ వస్తుంది

జాగ్రత్తలు..

పీతలను శుభ్రం చేసే సమయంలో జాగ్రత్తగా ఉండాలి

ఫ్రెష్ పీతలనే ఉపయోగించాలి

ఎక్కువ మసాలా వేయకుండా బ్యాలెన్స్‌గా వాడాలి


# మనం రోజూ తినే ఈ ఆహారాలలో ఆల్కాహాల్ ఉంటుంది.. మీకు తెలుసా!

సహజంగా మనమంతా ఆల్కాహాల్ అంటే మద్యం అని భావిస్తాం. కానీ మనం ప్రతిరోజు తినే కొన్ని ఆహారాలలో చాలా స్వల్ప మోతాదులో సహజంగా ఆల్కహాల్ ఉంటుంది. ఇది హానికరం కానప్పటికీ, ఇది పూర్తిగా సహజ ప్రక్రియ వల్ల ఏర్పడుతుంది. కనుక మనకు తెలీకుండానే మనం దీనిని తీసుకుంటాం. మనకు తెలియకుండానే మనం తినే ఆహారాలలో ఆల్కహాల్ ఉండే ఆహారాల గురించి తెలుసుకుందాం. పండ్లు అత్యధికంగా పండిన పండ్లలో సహజ ఫర్మెంటేషన్ వల్ల కొద్దిగా ఆల్కహాల్ ఉంటుంది. అటువంటి పండ్లలో ఆపిల్, అరటిపండు, ద్రాక్ష పండ్లు ముఖ్యమైనవి. వీటిలో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. మరిన్ని కనుగొనండి వీడియో వార్తల కవరేజ్ గిజ్‌బాట్ ఎలక్ట్రానిక్స్ రాజునీతీబిబ ట్రావెల్ గైడ్స్ తెలంగాణ ట్రిప్స్ పెరుగు మరియు ఫర్మెంటేషన్ చేసిన ఆహారాలు పెరుగులో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. పాలను వేడి చేసే తోడు పెట్టి పెరుగుగా మార్చే క్రమంలో అందులో ఈస్ట్ ఏర్పడడం వల్ల అందులో ఆల్కహాల్ వస్తుంది. అంతేకాదు ఇడ్లీ, దోశ తదితర పిండిని కూడా ఫర్మెంట్ చేయడం వల్ల అందులో స్వల్ప ఎథనాల్ తయారవుతుంది. బ్రెడ్, బ్రెడ్ తో తయారు చేసే పదార్థాలు బ్రెడ్ ను ఈస్ట్ ను ఉపయోగించి తయారు చేస్తారు కాబట్టి, తయారీ సమయంలో కొద్దిగా ఆల్కహాల్ ఏర్పడుతుంది. కానీ దీనిని కాల్చే సమయంలో చాలా భాగం ఆవిరి అయిపోతుంది. బ్రెడ్ తో తయారు చేసే బర్గర్, పిజ్జాలు, డోనట్స్ లలో కూడా ఆల్కాహాల్ తయారవుతుంది. ఫ్రూట్ జ్యూస్, సాఫ్ట్ డ్రింక్ బేవరేజెస్ ఫ్రూట్ జ్యూస్ లలో కూడా కొద్దిగా ఆల్కహాల్ ప్రొడ్యూస్ అవుతుంది. ఇక




ఫ్రూట్ జ్యూసులు మరింత ఫర్మెంటైన్ అయితే అందులో కూడా ఆల్కహాల్ ప్రొడ్యూస్ అవుతుంది. అంతేకాదు సాఫ్ట్ డ్రింక్ బెవరేజెస్ లో, ప్యాకేజ్డ్ జ్యూస్ లలో కూడా కొద్దిగా ఆల్కహాల్ ఉంటుంది. ఆహారంలో ఉండే ఆల్కహాల్ హానికరం కాదు అయితే మనం తీసుకునే ఆహారంలో ఉండే ఈ ఆల్కహాల్ మనకు ఏమాత్రం హానికరం కాదు. చాలా స్వల్ప మోతాదులో ఈ ఆల్కహాల్ ఉంటుంది. ఇది బయట తీసుకునే ఆల్కహాల్ మాదిరిగా మన శరీరం పైన ప్రభావాన్ని చూపించదు. కాకపోతే మనం నిత్యం తీసుకునే ఆహారంలో కూడా పులియబెట్టి, ఈస్ట్ ప్రొడ్యూస్ చేసే ఏ పదార్థంలో నైనా కొద్దిగా ఆల్కహాల్ తయారవుతుంది.

# మునక్కాయ శనగపప్పు కూర ఇలా చేస్తే అద్భుతః!




మనం తినే ఆహారంలో అన్ని రకాల పోషకాలు ఉండేలా చూసుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సీజన్ కు తగ్గట్టుగా వచ్చే కూరగాయలను, ఆకుకూరలను తినడం కూడా మనకు ఎంతో ఆరోగ్య ప్రయోజనాలను చేకూరుస్తుంది. ప్రస్తుతం మనం ఎండాకాలంలో ఎక్కువగా వచ్చే మునక్కాయ లను రకరకాలుగా వండే విధానాల గురించి తెలుసుకుందాం. మునక్కాయ శనగపప్పు కూర ఏ విధంగా వండుకోవాలి అనేది ఇప్పుడు చూద్దాం. పదార్థాలు: మునక్కాయ ముక్కలు ? మూడు కాయల ముక్కలు శనగపప్పు ? 1 కప్పు ఉల్లిపాయ ? 1 (తరిగినది) టమాట ? 1 (తరిగినది) పచ్చిమిర్చి ? 4 ఖీవఇనీఎవనిటవట ఈనీతీ జనీబీ "అందరికీ బాగా నచ్చే "కొబ్బరి లౌజు" ఇంట్లోనే ఎలా చేసుకోవాలంటే..? " అల్లం వెల్లుల్లి పేస్ట్ ? 1 టీస్పూన్ పసుపు ?½ టీస్పూన్ కారం ? 1 టీస్పూన్ జనీబీ ఓజీఎ ంశ్రీబనీ ఒతినివ "బీరకాయ పెరుగు పచ్చడి.. ఇలా చేస్తే రుచి, ఆరోగ్యం కూడా!" ఉప్పు ? తగినంత నూనె ? 2 టేబుల్ స్పూన్లు ఆవాలు, జీలకర్ర ? తగినంత కరివేపాకు ? కొన్ని కొత్తిమీర ? అలంకరణకు మరిన్ని కనుగొనండి తయారీ విధానం: ముందుగా శనగపప్పును 30 నిమిషాల పాటు నానబెట్టి పక్కన పెట్టుకోవాలి. ఆ తర్వాత స్టవ్ వెలిగించి, స్టవ్ పైన పాన్ పెట్టి అందులో రెండు స్పూన్ల నూనె వేసి, పోపు గింజలు వేసి, కొద్దిగా కరివేపాకు కూడా వేసి వేగిన తర్వాత ఉల్లిపాయలు, పచ్చిమిరపకాయలు, టమాటా ముక్కలు వేసి కలిపి మగ్గనివ్వాలి. ఆ తర్వాత అందులో అల్లం వెల్లుల్లి పేస్ట్ వేసి పచ్చివాసన పోయేదాకా ఉడికించుకోవాలి. , శనగపప్పు కూర ఇలా తర్వాత అందులో మునక్కాయ ముక్కలు శనగపప్పు వేసి బాగా కలిపి కొద్దిగా నీళు ్లు పోసి ఉడకనివ్వాలి. మునక్కాయ ముక్కలు మరియు శనగపప్పు బాగా ఉ డికాయని నిర్ధారించుకున్న తర్వాత, అందులో ఉప్పు, కారం వేసి కలిపి మళ్లీ కొద్దిసేపు ఉడికించుకోవాలి. తర్వాత దానిలో కొత్తిమీర వేసి కలిపి వేడివేడిగా అందరికీ సర్వ్ చేయాలి. అంతే రుచికరమైన శనగపప్పు మునక్కాయ కూర రెడీ అయినట్టే. ఈ కూర అన్నంలో గాని, చపాతీలో గాని తింటే చాలా బాగుంటుంది.

# ఏసీ గదుల్లో ఎక్కువగా ఉంటున్నారా- అయితే, ఇది తెలుసుకోవాల్సిందే..!!



వేసవి తీవ్రత పెరుగుతోంది. ఏసీ వినియోగంలోనూ గణనీయంగా మార్పు వచ్చింది. వేసవి వేడిని తట్టుకునేందుకు ఇళ్లలో, కార్యాలయాల్లో, వాహనాల్లో ఎక్కువసేపు ఏసీ వినియోగిస్తున్నారు. ఏసీ లో ఎక్కువ సేపు ఉండటం తో అనేక సమస్యలు పొంచి ఉన్నాయి. చల్లదనం కోసం ఏసీని ఎక్కువ గా వినియోగిస్తే దీర్ఘకాలిక సమస్యలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. దీంతో.. ఎక్కువగా ఏసీకి అలవాటు పడకుండా.. జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు. వినియోగం విషయంలోనూ కీలక సూచనలు అందిస్తున్నారు. వేసవి తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ఏసీ వినియోగం వేగంగా పెరుగుతోంది. అయితే రోజంతా లేదా ఎక్కువసేపు ఏసీ గదుల్లోనే ఉ ండటం ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా సమస్యలకు దారి తీస్తుందని వైద్యులు, నిపుణులు హెచ్చరిస్తున్నారు. శ్వాస సంబంధిత సమస్యలు, చర్మ పొడి బారడం, తలనొప్పి, అలసట వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉ ంది. గదులు సరైన విధంగా శుభ్రం చేయకపోతే బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగి అలర్జీలు, సైనస్ సమస్యలు పెరిగే ప్రమాదం ఉంటుంది. ఏసీ గదుల్లో గాలి పొడిగా ఉండటం వల్ల దుమ్ము, బ్యాక్టీరియా, వైరస్ కణాలు గాలిలో ఎక్కువసేపు తేలియాడే అవకాశం ఉంది. ఇవి శ్వాస ద్వారా శరీరంలోకి చేరి అలర్జీలు, సైనస్, ఆస్తమా, ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లకు దారితీసే ప్రమాదం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఏసీ గదుల్లో తేమ శాతం తగ్గిపోవడంతో చర్మంలోని సహజ తేమ క్రమంగా తగ్గుతుంది. దీంతో చర్మం పొడిబారడం, చెమట తగ్గడం, చర్మం పెళుసుగా మారడం, అలర్జీలు రావడం వంటి సమస్యలు తలెత్తవచ్చు. వేసవి వేళ నిపుణుల సూచనలు ఎక్కువసేపు చల్లని వాతావరణంలో ఉండటం వల్ల శరీరం ఆ ఉష్ణోగ్రత కు అలవాటు పడుతుంది. బయట వేడి వాతావరణంలోకి వెళ్లినప్పుడు జలుబు, జ్వరం, తలనొప్పి వంటి సమస్యలు కలగవచ్చని నిపుణులు సూచిస్తున్నారు. అదే విధంగా ఏసీలో చెమట పట్టకపోవడం వల్ల దాహం తక్కువగా అనిపిస్తుంది. దీనివల్ల నీరసం, అలసట, డీహైడ్రేషన్ సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. దీర్ఘకాలం ఏసీ గదిలో కూర్చోవడం వల్ల రక్తప్రసరణ మందగించి కండరాలు, కీళ్ల నొప్పులు రావచ్చని వైద్యులు చెబుతున్నారు. గదిలో సహజ గాలి ప్రవేశించేలా చూడాలి. ఏసీ ఉష్ణోగ్రతను 24–26 డిగ్రీల మధ్య ఉంచాలి. తరచూ బయటకు వెళ్లి స్వచ్ఛమైన గాలి పీల్చాలి. చర్మం కోసం మాయిశ్చరైజర్ ఉపయోగించాలి. సమయానికి తగినంత నీరు తాగాలి. తాత్కాలికంగా చల్లదనాన్ని అందించే ఏసీపై పూర్తిగా ఆధారపడకుండా, మితంగా వినియోగిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.



# వేసవిలో ఏ సమయంలో రాగి జావ తాగాలి- ఇలా చేస్తే ఫుల్ ఎనర్జీ..!!



వేసవిలో ఎండ తీవ్రత పెరుగుతోంది. శరీరం డీ హైడ్రేట్ కాకుండా కాపాడుకోవటం అవసరం. ఈ కాలంలో శీతల పానీయాల వైపు పరుగులు పెడుతుంటారు. కానీ, అవి ఇచ్చే ఉపశమనం తాత్కాలికమే కాకుండా, ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపే అవకాశం ఉంది. అయితే, వేసవిలో శరీరానికి కావాల్సిన శక్తిని అందించే అద్భుత పానీయం రాగి జావ. ప్రాచుర్యం పొందిన పోషక పదార్థం. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఆహారం. శరీరానికి కావాల్సిన పోషకాలను అందించటం లో సహకరిస్తుంది. ఇందులో ఉండే కార్బోహైడ్రేట్లు శరీరానికి తక్షణ శక్తిని ఇస్తుంది. అయితే, ఈ రాగి జావ ఎంత మంచిదో... అతిగా తీసుకుంటే సమస్యలు ఉన్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఉదయం వేళ ఖాళీ కడుపుతో తీసుకుంటే మరింత శక్తివంతగా పని చేస్తుంది. అదే విధంగా జీర్ణ వ్యవస్థ పని తీరు ను మెరుగు పరుస్తుంది. కడుపులో సహజంగా వచ్చే సమస్యల నియంత్రణలో మేలు చేస్తుంది. ఇందులో ఉండే ఫైబర్ కారణంగా కడుపు నిండుగా ఉండటంతో పాటుగా బరువు తగ్గించటంలోనూ సహాయ కారిగా నిలుస్తుంది. రాగిజావ సహజ సిద్దంగా శరీరానికి మేలు చేస్తుంది. ఇందులో ఉండే కాల్షియం.. పోషకాలు ఎంత గానో ఉపకరిస్తాయి. చర్మానికి కావాల్సిన తేమను అందించి..ఆరోగ్యంగా ఉంచేందుకు సహకరి స్తుంది. మధుమేహ వ్యాధి గ్రస్తులకు ఈ జావ మేలు చేస్తుంది. ఇందులో గ్లైసెమిక్ ఇండెక్స్ మోతాదు తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చెక్కెర స్థాయి నియంత్రణలో ఉ ంచుతూ.. శరీరానికి శక్తిని అందిస్తుంది. ఉదయం వేళలో తీసుకోవటం ద్వారా శరీరానికి తక్షణ శక్తిని ఇస్తూనే.. ఎముకలకు బలాన్నిస్తుంది. ఇందులో ఉండే ప్రొటీన్ కణాల పునరుద్దరణకు సహకరిస్తుంది. ఇక, ఇదే సమయంలో రాగిజావ కు ప్రతీ రోజు ఒక సమయం కేటాయించి.. ఆ టైమ్ లో తీసుకోవటం ద్వారా ఆరోగ్య పరంగా ప్రయోజనం ఉంటుందని నిపుణులు సూచిస్తున్నారు. రాగిజావ వినియోగం పై నిపుణుల సూచనలు రాగిజావ వినియోగంలోనూ కొన్ని సూచనలు చేస్తున్నారు. రాగి జావ ఉదయం వేళ తీసుకుంటే మంచి లాభాలు ఉ ంటాయి. రాత్రి సమయంలో కొందరికి ఇబ్బందులకు కారణం అవుతుందని చెబుతున్నారు. అదే విధంగా మూత్రాయశయ సమస్యలు... కిడ్నీల్లో రాళ్లు ఉన్న వారు రాగిజావ తీసుకోకపోవటం మంచిదని సూచిస్తున్నారు. బరువు పెరగాలనుకొనే వారికి రాగిజావ వలన ప్రయోజనం ఉండదు. అదే విధంగా మోతాదు మేరకు వినియోగిస్తే సమస్యల ఉండవని.. అంతకు మించి తీసుకుంటే కడుపులో ఉబ్బరం తో పాటుగా డయేరియాకు అవకాశం ఉ ంటుందని అలర్ట్ చేస్తున్నారు. థైరాయిడ్ సమస్యలు ఉన్న వారు వైద్యుల సూచనల మేరకే రాగిజావను తీసుకోవటం మంచిది. ప్రస్తుతం ఇన్ స్టంట్ గా వస్తున్న రాగిజావ కంటే ఇంట్లో తయారు చేసుకునే రాగిజావ ఆరోగ్య రీత్యా మంచిది. సహజసిద్ధమైన డ్రింక్ గా భావించే రాగిజావ వలన ఎన్నో ప్రయోజాలు ఉన్నా.. వినియోగంలో మాత్రం కొన్ని జాగ్రత్తలు తప్పవని నిపుణులు సూచిస్తున్నారు.




# పిల్లలకు ఆస్తులు పంచిన టీమిండియా మాజీ క్రికెటర్



స్పోర్ట్స్ డెస్క్: టీమిండియా మాజీ క్రికెటర్ నవజ్యోత్ సింగ్ సిద్ధు  సంచలన నిర్ణయం తీసుకున్నాడు. తనకు ఎంతో ప్రత్యేకమైన రెండు ఇళ్లను పిల్లలకు పంచి ఇచ్చాడు. తన ఇళ్లకు సంబంధించిన ఫొటోలను సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఈ విషయాన్ని వెల్లడించాడు. అమృత్‌సర్‌లోని ఇంటిని తన కుమార్తె రబియా సిద్ధుకు, పాటియాలాలోని తన పూర్వీకుల ఇంటిని తన కుమారుడు కరణ్ సిద్ధుకు నవజ్యోత్ అప్పగించాడు. క్రికెటర్ స్థాయి నుంచి టెలివిజన్ కార్యక్రమాల వరకు తన జీవితంలోని వివిధ దశలలో తాను పడిన ఏళ్ల కృషికి, శ్రమకు ఈ ఇల్లులు ప్రతీక అని ఆయన వివరించాడు. ఈ నిర్ణయం వెనుక ఉన్న కృతజ్ఞతా భావాన్ని కూడా ఆయన తన పోస్ట్‌లో వ్యక్తం చేశాడు. ఈ ఆస్తులు తనకు లభించిన దేవుడి ఆశీర్వాదాల్లా ఉన్నాయని, ఇప్పుడు వాటిని తన పిల్లలకు అందిస్తున్నానని పేర్కొన్నాడు.ఆయన డాక్టర్, రాజకీయ నాయకురాలైన నవజ్యోత్ కౌర్ సిద్ధును వివాహం చేసుకున్నాడు. కాగా అమృత్‌సర్‌లోని ప్రీమియర్ లొకాలిటీలో సిద్ధు కట్టిన ఇల్లు 49,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉన్నట్లు సమాచారం. 2014-15 మధ్య కాలంలో నిర్మించిన ఈ ఇంటి విలువ దాదాపు రూ. 25 కోట్లు అని తెలుస్తోంది. ఇందులో స్విమ్మింగ్‌పూల్, జిమ్, స్పా వంటి వసతులు ఇందులో ఉన్నాయట. ఈ విలాసవంతమైన ఇంటిలో ప్రత్యేకంగా శివుడి కోసం చిన్న ఆలయం కూడా నిర్మించినట్లు కథనాలు ఉన్నాయి. ఇందులో ప్రతిష్టించిన శివలింగం దాదాపు రూ. 2.5 కోట్ల విలువ ఉంటుందని కొన్ని జాతీయ మీడియాలు పేర్కొన్నాయి.ఇక సిద్ధు క్రికెట్ కెరీర్ విషయానికి వస్తే.. పంజాబ్‌కు చెందిన ఆయన1983- 1999 వరకు టీమిండియా తరఫున అంతర్జాతీయ క్రికెట్ ఆడాడు. ఆయన కెరీర్‌లో మొత్తంగా 51 టెస్టులు, 136 వన్డేలు ఆడాడు. టెస్టుల్లో 3202, వన్డేల్లో 4413 పరుగులు సాధించాడు. రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత కామెంటేటర్‌గా ఆయన కొనసాగాడు. అలానే టీవీ షోల ద్వారా కూడా ఆదాయం పొందుతున్నాడు. ఇదే సమయంలో రాజకీయ రంగంలోనూ అడుగుపెట్టిన నవజ్యోత్ సింగ్ సిద్ధు రెండుసార్లు ఎంపీగా, ఒకసారి రాష్ట్ర మంత్రిగా పనిచేశాడు.

# పాకిస్థాన్ యువ ఆటగాడికి ఐసీసీ ప్రతిష్ఠాత్మక అవార్డు




స్పోర్ట్స్ డెస్క్: ఇటీవల జరిగిన టీ20 ప్రపంచ కప్ 2026లో అద్భుత ప్రదర్శన కనబరిచిన పాకిస్థాన్ యువ ఓపెనర్ సాహిబ్జాదా ఫర్హాన్‌కు అరుదైన పురస్కారం లభించింది. ఫిబ్రవరి నెలకు గానూ ఐసీసీ 'ప్లేయర్ ఆఫ్ ది మంత్'గా( ఫర్హాన్ ఎంపికయ్యాడు. అలానే మహిళల విభాగంలో ఆస్ట్రేలియాలో జరిగిన టీ20 సిరీస్‌లో అద్భుత ప్రదర్శన చేసిన భారత సీమ్ బౌలర్ అరుంధతి రెడ్డి ఈ పురస్కారాన్ని కైవసం చేసుకుంది.ఫిబ్రవరిలో జరిగిన టీ20 ప్రపంచకప్‌లో పాకిస్థాన్ సెమీస్‌కు చేరడంలో విఫలమైనప్పటికి.. సాహిబ్జాదా ఫర్హాన్ అదరగొట్టాడు. ఒక్క భారత్‌పై తప్ప ప్రతీ మ్యాచ్‌లోనూ అతడు చెలరేగి ఆడాడు. నమీబియా, శ్రీలంకపై సెంచరీలు బాదాడు. దీంతో ఒక ఎడిషన్ టీ20 ప్రపంచకప్‌లో రెండు సెంచరీలు బాదిన తొలి ఆటగాడిగా రికార్డ్ క్రియేట్ చేశాడు. మొత్తంగా 383 పరుగులు సాధించి, ఒకే టీ20 వరల్డ్ కప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా టీమిండియా స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లిని అతడు అధిగమించాడు. ఇంగ్లండ్ స్టార్ ఆల్‌రౌండర్ విల్ జాక్స్, అమెరికా పేసర్ షాడ్లీ వాన్ షాల్క్‌విక్‌ల పోటీలో ఉన్నా.. వారిని కాదని ఈ అవార్డును అందుకున్నాడు ఫర్హాన్. అతడి కంటే ముందు బాబర్ ఆజం, ఫఖర్ జమాన్, నోమన్ అలీ, హసన్ అలీ వంటి పాకిస్థాన్ ఆటగాళ్లు ఈ ఐసీసీ అవార్డును సొంతం చేసుకున్నారు. బాబర్ అయితే అత్యధికంగా మూడు సార్లు ఈ అవార్డును గెలుచుకున్నాడు.ఇక మహిళల విభాగంలో భారత స్టార్ ఆల్‌రౌండర్ అరుంధతి రెడ్డి ని ఈ అవార్డు వరించింది. ఆస్ట్రేలియాతో జరిగిన మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో అరుంధతి మొత్తం 8 వికెట్లు పడగొట్టి.. అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచింది. ఆసీస్‌పై 2-1తో టీ20 సిరీస్‌ను సొంతం చేసుకోవడంలో అరుంధతిది కీలక పాత్ర. ఆమె 10.87 సగటు, 7.25 ఎకానమీ రేటుతో సిరీస్‌ను ముగించింది. శ్రీలంకకు చెందిన హర్షిత సమరవిక్రమ, పాకిస్థాన్‌కు చెందిన ఫాతిమా సనా ఈ ఆవార్డు రేసులో నిలిచారు. అయితే చివరకు ఈ అవార్డు అరుంధతి రెడ్డిని వరించింది.

# ఆరో గేర్‌లో బాదుతాడు.. కానీ ఐస్‌క్రీం వద్దే ఆగిపోతాడు!




ఐపీఎల్ 2026 సీజన్ కౌంట్‌డౌన్ కొనసాగుతున్న వేళ ప్రస్తుతం అందరి దృష్టి భారత యువ సెన్సేషన్, 15 ఏళ్ల యువ కెరటం వైభవ్ సూర్యవంశీపైనే ఉంది. మార్చి 28 నుంచి ఐపీఎల్ ప్రారంభం కానున్న తరుణంలో ఈ యువ ఆటగాడిపై అంచనాలు భారీగా పెరిగాయి. ఈ నేపథ్యంలో తన మెరుపు బ్యాటింగ్‌తో క్రికెట్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచిన ఈ యువ ఆటగాడి గురించి ఆర్సీబీ ఆటగాడు జితేష్ శర్మ చేసిన కామెంట్స్ ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. ప్రపంచాన్ని ఏలుతాడు.. కానీ ప్రొఫెషనల్ కాలేదు! గతేడాది ఏసీసీ మెన్స్ రైజింగ్ స్టార్స్ ఆసియా కప్‌లో ఇండియా-ఏ జట్టుకు కెప్టెన్‌గా జితేష్ శర్మ వ్యవహరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వైభవ్ సూర్యవంశీ ప్రవర్తనపై జితేష్ శర్మ షాకింగ్ కామెంట్స్ చేశాడు. "వైభవ్ సూర్యవంశీ ప్రపంచ క్రికెట్‌ను ఏలే సత్తా ఉన్నా ఆటగాడు. వైభవ్ బ్యాటింగ్‌లో ఆరో గేర్ ఉంటుంది. కానీ అతను ప్రొఫెషనల్ కాదు. మేము అతడిని క్రమశిక్షణ గల ఆటగాడిగా మార్చడానికి ప్రయత్నిస్తున్నాం. కానీ వైభవ్ పూర్తిగా మారతాడని నేను అనుకోవడం లేదు" అని జితేష్ శర్మ పేర్కొన్నాడు. " స్టేడియంలో వైభవ్ సూర్యవంశీ అద్భుతంగా ఆడతాడని.. అయితే స్టేడియం బయట అతడి ప్రవర్తన ప్రొఫెషనల్ ఆటగాడిగా ఉండదని జితేష్ శర్మ అభిప్రాయపడ్డాడు. వైభవ్ రాత్రిపూట ఐస్‌క్రీమ్ తినకుండా ఉండాలని కూడా నేను సలహా ఇవ్వాల్సి వస్తోందని జితేష్ నవ్వుతూనే తన ఆందోళనను వ్యక్తం చేశాడు. ఆకాశానికెత్తిన ఏబీ డివిలియర్స్ జితేష్ శర్మ చేసిన కామెంట్లకు విరుద్ధంగా దక్షిణాఫ్రికా స్టార్ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ భారత యువ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై ప్రశంసల వర్షం కురిపించడం విశేషం. అండర్-19 ప్రపంచ కప్ ఫైనల్లో వైభవ్ ఇన్నింగ్స్‌ను గుర్తు చేస్తూ.. ఇంత చిన్న వయస్సులోనే అంతటి పరిణతి చూపించడం అసాధారణమని డివిలియర్స్ కొనియాడారు. వైభవ్ సూర్యవంశీ చాలా ప్రొఫెషనల్ అని ఏబీడీ కితాబిచ్చారు. గత సీజన్‌లో రాజస్థాన్ రాయల్స్ తరఫున ఆడుతూ కేవలం 35 బంతుల్లోనే శతకం బాది చరిత్ర సృష్టించిన వైభవ్ సూర్యవంశీ.. ఈసారి కూడా భారీ అంచనాల మధ్య బరిలోకి దిగుతున్నాడు. ఇప్పుడు ఐపీఎల్ బౌలర్లు వైభవ్ బలహీనతలపై దృష్టి పెట్టారు. కేవలం ఓ సంచలనంగా మిగిలిపోతాడా లేదా సుదీర్ఘకాలం క్రికెట్‌ను ఏలుతాడా అనేది ఈ సీజన్ తేల్చనుంది.

# 15 నగరాల్లో ఐపీఎల్ ఫ్యాన్ పార్క్‌లు-తెలంగాణలో..!

క్రికెట్ అభిమానుల్ని ఉర్రూతలూగించేందుకు మరో ఐపీఎల్ సీజన్ సిద్ధమైంది. ఈ నెల 28న సీజన్ ప్రారంభం కాబోతోంది. ఇందులో భాగంగా తొలి దశలో 20 మ్యాచ్ లకు బీసీసీఐ ఇప్పటికే షెడ్యూల్ విడుదల చేసింది. ఈ మ్యాచ్ లు ముగిసేలోపు రెండో దశ షెడ్యూల్ కూడా విడుదల కానుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల నేపథ్యంలో మ్యాచ్ ల వేదికల్ని ఖరారు చేయడంలో పలు సమీకరణాలు తప్పడం లేదు. మరోవైపు దేశవ్యాప్తంగా ఐపీఎల్ ఫీవర్ వచ్చేలా ఫ్యాన్ పార్కులూ సిద్ధమవుతున్నాయి. ఐపీఎల్ లు మ్యాచ్ లు జరిగే సమయంలో వాటికి ఆతిథ్యమిస్తున్న నగరాలతో పాటు ఇతర ప్రాంతాల్లోనూ క్రికెట్ ఫీవర్ కొనసాగించేందుకు వీలుగా బీసీసీఐ ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేస్తుంది. ప్రతి ఫ్యాన్ పార్క్‌లో ప్రత్యక్ష మ్యాచ్ ప్రసారాలతో పాటు, సంగీతం, వినోదం, ఫుడ్ కోర్టులు, పిల్లల ఆట స్థలాలు, వర్చువల్ బ్యాటింగ్ అనుభవాలు, బౌలింగ్ నెట్లు, ఫేస్ పెయింటింగ్, చీర్-ఓ-మీటర్లు, 360ళీ ఫోటో బూత్‌ల వంటి అభిమానులను ఆకట్టుకునే ఇంటరాక్టివ్ కార్యక్రమాలతో సహా అనేక ఆసక్తికరమైన ఆన్-గ్రౌండ్ కార్యకలాపాలు ఉంటాయి.




ఎంపిక చేసిన నగరాల్లో భారీ స్క్రీన్లు ఏర్పాటు చేసి అక్కడ ఫ్యాన్స్ భారీగా తరలివచ్చి మ్యాచ్ లు చూసేందుకు ఏర్పాట్లు చేస్తుంది. ఈసారి కూడా ఐపీఎల్ తొలి దశ మ్యాచ్ ల కోసం 15 నగరాలను ఈ ఫ్యాన్ పార్కుల ఏర్పాటు కోసం బీసీసీఐ ఎంపిక చేసింది. ఈ ఫ్యాన్ పార్కుల్ని మూడు వీకెండ్స్ లో ఏర్పాటు చేస్తున్నారు. తొలి వీకెండ్ మార్చి 28, 29 తేదీల్లో, అలాగే రెండో వీకెండ్ ఏప్రిల్ 4, 5 తేదీల్లో, మూడో వీకెండ్ ఏప్రిల్ 11, 12 తేదీల్లో వస్తున్నాయి. వీటిలో తొలి వీకెండ్ లో అంటే మార్చి 28, 29 తేదీల్లో రోహ్ టక్, భోపాల్, నాగ్ పూర్, తుమకూరు, కృష్ణనగర్ లో ఏర్పాటు చేస్తున్నారు. రెండో వీకెండ్ లో మధుర, జోథ్ పూర్, నిజామాబాద్, మైసూరు,భువనేశ్వర్ లో ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మూడో వీకెండ్ లో మీరట్, నడియాడ్, రత్నగిరి, కోయంబత్తూరు, రూర్కెలాలో ఫ్యాన్ పార్కులు ఏర్పాటు చేస్తున్నారు. నిజామాబాద్ లోని విమెన్స్ ఎడ్యుకేషన్ సొసైటీ గ్రౌండ్స్ లో ఈ ఫ్యాన్ పార్క్ ఏర్పాటు కానుంది.

# ప్రాణాలతో ఉండాలంటే ఐపీఎల్ ఆడుకోండి..!





పాకిస్థాన్ సూపర్ లీగ్ 11వ సీజన్ ప్రారంభానికి ముందే తీవ్ర భద్రతా ఆందోళనల్లో చిక్కుకుంది. మార్చి 26 నుంచి ప్రారంభం కావాల్సిన ఈ టోర్నీపై ఉగ్రవాద నీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికే దేశంలో చమురు సంక్షోభం, విదేశీ ఆటగాళ్ల గైర్హాజరీతో ఇబ్బంది పడుతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డుకు ఉగ్రవాద ముఠ హెచ్చరికలు ఇప్పుడు పెద్ద తలనొప్పిగా మారాయి. విదేశీ ఆటగాళ్లే లక్ష్యంగా హెచ్చరికలు తెహ్రీక్-ఎ-తాలిబన్ పాకిస్థాన్(టీటీపీ) అనుబంధ సంస్థ 'జమాత్-ఉల్-అహ్రార్' తాజాగా ఓ ప్రకటనను విడుదల చేసింది. లాహోర్, కరాచీ నగరాల్లో జరగబోయే పీఎస్ఎల్ మ్యాచ్‌ల నుంచి విదేశీ ఆటగాళ్లు వెంటనే తప్పుకోవాలని.. లేదంటే ప్రమాదం తప్పదంటూ హెచ్చరికలు జారీ చేసింది. పాకిస్థాన్‌లో ప్రస్తుత పరిస్థితులు చాలా ప్రమాదకరంగా ఉన్నాయని.. అంతర్జాతీయ ప్లేయర్ల భద్రతకు తాము గ్యారెంటీ ఇవ్వలేమని ఆ సంస్థ పేర్కొంది. దేశంలోని ఖైబర్ పఖ్తుంఖ్వా, బలూచిస్థాన్ వంటి ప్రాంతాల్లో హింస, సైనిక చర్యల వల్ల ప్రజలు అల్లాడుతుంటే.. ఇక్కడ క్రికెట్ మ్యాచ్‌లు నిర్వహించడం గాయాలపై కారం చల్లడమేనని ఉగ్రవాద సంస్థ పేర్కొంది. పీసీబీ సంచలన నిర్ణయం ఈ బెదిరింపుల నేపథ్యంలో పీసీబీ ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ ఇప్పటికే కీలక నిర్ణయాలను ప్రకటించారు. గతంలో ఆరు నగరాల్లో జరిగిన మ్యాచ్‌లను ఇప్పుడు కేవలం లాహోర్, కరాచీ నగరాలకే పరిమితం చేశారు. ఉగ్రవాదులు ప్రేక్షకుల ముసుగులో వచ్చి ఆత్మాహుతి దాడులకు పాల్పడే అవకాశం ఉండటంతో స్టేడియాల్లోకి ప్రేక్షకులను అనుమతించకూడదని నిర్ణయించారు. భారీ జన సమూహాలను నివారించేందుకు గానూ ప్రారంభ వేడుకను కూడా రద్దు చేశారు. ఐపీఎల్ ఎఫెక్ట్.. విదేశీ స్టార్ల దూరం! ఓ వైపు ఉగ్రవాద ముప్పు.. మరోవైపు ఐపీఎల్ షెడ్యూల్ నేపథ్యం చాలా మంది విదేశీ స్టార్ ప్లేయర్లు పీఎస్ఎల్ కంటే ఐపీఎల్‌కే ప్రాధాన్యత ఇస్తున్నారు. భద్రతా కారణాల దృష్ట్యా మరికొందరు ఆటగాళ్ల టోర్నీ నుంచి తప్పుకోవాలని ఆలోచిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం పాకిస్థాన్ సూపర్ లీగ్ అనేది కేవలం ఓ క్రీడా టోర్నీగా కాకుండా.. భద్రత, ఆర్థిక ఒత్తిడి, ప్రాంతీయ ఉద్రిక్తతల మధ్య ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఓ వివాదాస్పద ఈవెంట్‌గా మారింది. ఈ పరిస్థితుల్లో టోర్నీని విజయవంతంగా పూర్తి చేయడం పాక్ ప్రభుత్వానికి పెద్ద సవాల్‌గా మారింది.

# 18 ఏళ్ల ప్రయాణం నా కళ్ల ముందు మెదిలింది: విరాట్ భావోద్వేగం

ఐపీఎల్ 2025 విజేతగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు నిలిచిన సంగతి తెలిసిందే. 18 ఏళ్ల నిరీక్షణ తర్వాత ఆర్సీబీ.. ఐపీఎల్ ట్రోఫీని ముద్దాడింది. ఒకే జట్టు తరఫున ప్రాతినిధ్యం వహిస్తూ వస్తోన్న టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ఎన్నో ఏళ్ల కల సాకారమైంది. రజత్ పాటీదార్ నాయకత్వంలో ఆర్సీబీ జట్టు సగర్వంగా ట్రోఫీని ఎత్తింది. అయితే తాజాగా విరాట్ ఆ క్షణాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యాడు.'గత సీజన్‌లో మేం చాలా కష్టపడ్డాం. ఫైనల్‌కు చేరుకున్న తర్వాత నాకు కొంచెం మనశ్శాంతిగా అనిపించింది. ఎలాగైనా కప్పు కొట్టబోతున్నామనే నమ్మకం కలిగింది. ఫైనల్‌లో పంజాబ్ కింగ్స్‌పై పోటీకి దిగాం. మాలాగే ఆ జట్టూ తొలిసారి ట్రోఫీ అందుకోవాలని ఉవ్విళూరుతోంది. గొప్ప ప్రదర్శన కనబర్చి ఫైనల్ వరకు చేరింది. కానీ మా కుర్రాళ్లు చాలా కష్టపడ్డారు. ఆఖరి ఓవర్లో ఇంకా మూడు బంతులు మిగిలి ఉండగానే మా విజయం ఖాయమైంది. కానీ ఆ మూడు బంతులు వేయించే వరకు వేచి చూడాల్సిందే. నా కెరీర్‌లోనే ఆ క్షణాలు అత్యంత కఠినమైనవి.'18 ఏళ్ల పాటు జట్టుతోనే ఉన్నా. ఈ ప్రయాణంలో నేను అనుభవించిన ఎత్తుపల్లాలు, నా అనుభవాలు అన్నీ ఆ క్షణం నా కళ్ల ముందు మెదిలాయి. అది మాటల్లో చెప్పలేని ఆనందం. 2009లో డెక్కన్ ఛార్జర్స్, 2016లో సన్‌రైజర్స్ హైదరాబాద్ జట్ల చేతిలో ఫైనల్ మ్యాచ్‌ల్లో ఓడిపోయాం. ఆ ఓటములే మాకు ప్రేరణగా మారాయి. కానీ గత సీజన్‌లో మాత్రం కష్టపడి అర్హత సాధించి ఫైనల్‌కు వచ్చాం. ఇది యాదృచ్ఛికం కాదు. అదృష్టం అంతకంటే కాదు' అని విరాట్ వెల్లడించాడు.






# నితిన్ మళ్లీ గాడిలో పడేనా?



టాలీవుడ్ హీరో నితిన్ ఒకప్పుడు వరుస విజయాలతో మంచి ఫామ్‌లో ఉన్న ఆయన, గత కొన్నేళ్లుగా బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయారు. 'చెక్', 'రంగ్ దే', 'మ్యాస్ట్రో', 'మాచర్ల నియోజకవర్గం', 'ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్' వంటి చిత్రాలు ప్రేక్షకులను నిరాశపరచగా, గతేడాది విడుదలైన 'తమ్ముడు', 'రాబిన్‌హుడ్' సినిమాలు కూడా డిజాస్టర్లుగా మారి ఆయన మార్కెట్‌పై ప్రభావం చూపాయి. ఈ పరిస్థితుల్లో రూట్ మార్చిన నితిన్, కథల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటూ సక్సెస్ ట్రాక్‌లోకి తిరిగి రావడానికి ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన టాలెంటెడ్ డైరెక్టర్ విఐ ఆనంద్ దర్శకత్వంలో ఒక భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. విభిన్న కాన్సెప్ట్‌లతో సినిమాలు తెరకెక్కించే ఆనంద్, నితిన్ కోసం ఒక కొత్త తరహా కథను సిద్ధం చేయడంతో ఈ ప్రాజెక్ట్‌పై మంచి ఆసక్తి నెలకొంది. ఇంతలోనే నితిన్ మరో రెండు క్రేజీ ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చి అందరినీ ఆశ్చర్యపరిచారు. అందులో ఒకటి 'ఆయ్' సినిమాతో బ్లాక్‌బస్టర్ అందుకున్న దర్శకుడు అంజి చెప్పిన కథ. ఈ చిత్రాన్ని నితిన్ తన సొంత నిర్మాణ సంస్థ శ్రేష్ట్ మూవీస్ బ్యానర్‌పై నిర్మించనున్నారు. జూలై నుంచి షూటింగ్ ప్రారంభించి, వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల చేయాలని ఎ÷-లాన్ చేస్తున్నారు. ఇదే కాకుండా, మరో ప్రముఖ నిర్మాణ సంస్థలో ఒక కొత్త దర్శకుడితో సినిమా చేయడానికి కూడా నితిన్ సిద్ధమవుతున్నారని సమాచారం. ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన వచ్చే నెలలో వెలువడే అవకాశం ఉంది.రెగ్యులర్ కమర్షియల్ ఫార్మాట్‌కు భిన్నంగా, కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నారు.



# నాలుగు గంటల సినిమా..దమ్ముండాల్సిందే

## దురంధర్ -2 మూవీ అద్భుతం అన్న రాజమౌళి

రణవీర్ సింగ్ ప్రధాన పాత్రలో దర్శకుడు ఆదిత్య ధార్ తెరకెక్కించిన 'ధురంధర్ 2: ద రివెంజ్' చిత్రంపై టాలీవుడ్ దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ప్రశంసల వర్షం కురిపించారు. తాజాగా ఈ సినిమా చూసిన జక్కన్న ఎక్స్ వేదికగా పోస్ట్ పెట్టాడు. నాలుగు గంటల సినిమా తీయాలంటే దమ్ముండాలని పేర్కొన్నారు. ఈ చిత్రం మొదటి భాగం కంటే స్కేల్ మరియు ఎమోషన్ పరంగా అద్భుతంగా ఉందని, తనకు 'ధురంధర్ 1' అంటే చాలా ఇష్టమని కానీ సీక్వెల్ దానిని మించిపోయిందని ఆయన సోషల్ మీడియా వేదికగా పేర్కొన్నారు. ముఖ్యంగా 4 గంటల సుదీర్ఘ నిడివి ఉన్నప్పటికీ, ప్రేక్షకులను సీటు నుంచి కదలకుండా చేయడంలో దర్శకుడు ఆదిత్య ధార్ విజయం సాధించారని, ఇది ఒక గొప్ప సాహసమని రాజమౌళి కొనియాడారు. రణవీర్ సింగ్ నటనను ప్రస్తావిస్తూ, షెడ్ లో చెల్లెలితో వచ్చే సన్నివేశం ఒక 'మాస్టర్‌క్లాస్ ఇన్ యాక్టింగ్' అని, హమ్జా మరియు జస్కీరత్ పాత్రల్లో ఆయన మెస్మరైజ్ చేశారని అభినందించారు. అలాగే ఆర్. మాధవన్ దేశం నిస్సహాయతను తన నటనతో అద్భుతంగా పండించారని రాజమౌళి ప్రశంసించారు.సినిమాలోని రైటింగ్, మ్యూజిక్, వరల్డ్ డిజైన్ వంటి సాంకేతిక అంశాలు కూడా అద్భుతంగా కుదిరాయని ఆయన వెల్లడించారు. మరోవైపు ఈ భారీ యాక్షన్ డ్రామా బాక్సాఫీస్ వద్ద కూడా సునామీ సృష్టిస్తోంది, కేవలం రెండు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.350 కోట్లకు పైగా వసూళ్లు సాధించి రికార్డులు తిరగరాస్తోంది.




# శంబాల దర్శకుడితో సందీప్ కిషన్ మూవీ



యువ కథానాయకుడు సందీప్ కిషన్ తన కెరీర్‌లో మరో మైలురాయి లాంటి ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టారు. ఇటీవలే 'శంబాల' చిత్రంతో సూపర్ హిట్ అందుకుని ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించిన దర్శకుడు యుగంధర్ ముని ఇప్పుడు అదే స్థాయి భారీ కాన్సెప్ట్‌తో సందీప్ కిషన్‌ను వెండితెరపై ఆవిష్కరించబోతున్నారు. షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై ప్రొడక్షన్ నంబర్ 3గా రూపొందుతున్న ఈ చిత్రం ఒక హై-వోల్టేజ్ ఫాంటసీ అడ్వెంచర్‌గా ప్రేక్షకులను అలరించనుంది. కొన్ని యుద్ధాలు ముగియవు.. కొంతమంది రాజులు మరణించరు అనే పవర్‌ఫుల్ మరియు ఇంట్రెస్టింగ్ ట్యాగ్‌లైన్‌తో విడుదలైన అనౌన్స్‌మెంట్ పోస్టర్ చూస్తుంటే, ఇది ఒక గొప్ప చారిత్రక లేదా పురాణ సంబంధిత నేపథ్యం ఉన్న ఎపిక్ సాగా అని స్పష్టమవుతోంది. రాజశేఖర్ అన్నభిమోజు మరియు మహిధర్ రెడ్డి సంయుక్తంగా అత్యున్నత నిర్మాణ విలువలతో, భారీ బ్జడెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సందీప్ కిషన్ కెరీర్‌లో 33వ చిత్రంగా రాబోతున్న ఈ ప్రాజెక్ట్, ఆయన మునుపటి సినిమాల కంటే భిన్నమైన మేకోవర్‌లో ఉండబోతోందని సమాచారం. విజువల్ వండర్‌గా తీర్చిదిద్దనున్న ఈ చిత్రాన్ని తెలుగుతో పాటు హిందీ, తమిళ భాషల్లో ఏకకాలంలో విడుదల చేసేందుకు చిత్ర బృందం సన్నద్ధమవుతోంది. వైవిధ్యమైన కథలను ఎంచుకోవడంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సందీప్ కిషన్, ఈ ఎపిక్



# ఎఎ23పై భారీ అంచాలు

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ లీడ్ రోల్‌లో, కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో రూపొందనున్న భారీ ప్రాజెక్ట్ 'ఎఎ23'పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అధికారిక ప్రకటన వచ్చినప్పటి నుంచే ఈ సినిమా ఇండియన్ సినీవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్‌కు మ్యూజిక్ సెన్సేషన్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందించనుండగా, సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన స్పెషల్ వీడియోతో సినిమాపై హైప్ మరింత పెరిగింది. భారీ బ్జడెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రాన్ని మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. బన్నీ వాస్‌తో పాటు నట్టి, శాండీ, స్వాతి సహ నిర్మాతలుగా వ్యవహరిస్తున్నారు. ఇక ఈ సినిమా క్యాస్టింగ్ విషయంలో ప్రస్తుతం పలు ఆసక్తికర వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే బాలీవుడ్ హీరోయిన్ శ్రద్ధా కపూర్ పేరు ÷నైల్ అయిందని ప్రచారం జరుగుతుండగా, తాజాగా మరో స్టార్ హీరోయిన్ పేరు తెరపైకి వచ్చింది. బాలీవుడ్ నటి అనుష్క శర్మ కూడా ఈ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో కనిపించే అవకాశాలు ఉన్నట్లు టాక్ వినిపిస్తోంది. అయితే ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. దీంతో ఈ వార్తలు పుకార్లుగానే ఉన్నప్పటికీ, అభిమానుల్లో మాత్రం ఆసక్తి పెరుగుతోంది. ఒకవేళ ఈ కాంబినేషన్ నిజమైతే, ఇది పాన్ ఇండియా స్థాయిలో మరింత క్రేజ్ తెచ్చే ప్రాజెక్ట్ అవుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.





Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**